ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 11, మార్చి 2023 | 16 పేజీలు





# కన్నుల పండువగా రామయ్య కల్యాణం

16లో...

## హెచ్3ఎన్2 వైరస్‌తో..

# కలవరం



### ఆందోళన చెందుతున్న ప్రజలు
### వైరస్ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలంటున్న డాక్టర్లు

**వైద్య విభాగం ఖమ్మం, ప్రభాతవార్త :** వరుస వైరస్‌ల వ్యాప్తితో జనం ఆందోళన చెందుతున్నారు. 2020 జనవరి నుండి రెండు సంవత్సరాల పాటు కరోనా వేరియెంట్‌ల బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొన్న జనం ఇప్పుడిప్పుడే ఉపశమనం పొందుతున్నారు. కరోనా, ఆల్ఫా, బీటా, ఒమెక్రాన్ తదితర వైరస్‌లతో ఎంతో మంది మృత్యువాత పడగా మరెంతో మంది వేలాది రూపాయలు వెచ్చించి చికిత్సలు చేయించుకుని వైరస్‌ల బారి నుండి గట్టెక్కారు. ఎన్నో జాగ్రత్తలు తీసుకున్న నేపథ్యంలో తిరిగి ఆరోగ్యాలు కుదుట పడ్డాయి. గత 10 మాసాలుగా ప్రశాంతంగా ఉంటూ ఎవరి పనిలో వారు నిగమ్న మయ్యారు. ఈ నేపథ్యంలో మరో వైరస్ వ్యాపిస్తుండడంతో జనం బెంబేలెత్తు తున్నారు. హెచ్3ఎన్2 అనే మరో వైరస్ వ్యాప్తి ప్రజలను ఆందోళనకు గురి చేస్తుంది.

హెచ్3ఎన్2 వైరస్‌తో అంతగా ప్రమాదం ఉండదని డాక్టర్లు చెబుతున్నప్పటికీ ప్రజలు మాత్రం ఆందోళన చెందుతున్నారు. వాతావరణ పరిస్థితులను బట్టి వైరస్ రూపాంతరం చెందుతుందని జాగ్రత్తలు తీసుకుంటే నియంత్రించవచ్చని వైద్యాధికారులు అంటున్నారు. జ్వరం, జలుబు, దగ్గు, తలనొప్పి, కళ్ల మంటలు, వాంతులు, శ్వాసకోశ సమస్యలు, విరేచనాలు తదితర సమస్యలు ఏర్పడడంతో మెరుగైన చికిత్స నిమిత్తం భాదితులు ఆసుపత్రులకు వెళ్లక తప్పడం లేదు. ఈ వైరస్ ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుందని డాక్టర్లు పేర్కొంటున్నారు. వైరస్ సోకిన వ్యక్తి తుమ్మ డం ద్వారా మరో వ్యక్తికి సోకి వారం, పది రోజుల పాటు ఇబ్బందులు పడక తప్పడం

2 లో..



8 లో..

## మెరుగైన సమాజ నిర్మాణానికి
# వార్త అక్షర సమరం

వార్త పత్రిక ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్

ప్రారంభించిన జిల్లా జడ్జి చంద్రశేఖరప్రసాద్, సింగరేణి డైరెక్టర్ పా బలరాం

హాజరైన వార్త ఆర్ఎం జేవీ రత్నం, చీఫ్ బ్యూరో వెంకటనర్సయ్య









16లో...



## సమీకృత భవన సముదాయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



16లో...

## సీఓఈ సెట్ ఎంట్రన్స్ పరీక్షల ఏర్పాట్లు పూర్తి

-ఏపీవో డేవిడ్‌రాజ్

## మత్స్య సంపద పథకాలను సద్వినియోగం చేసుకోండి

- కలెక్టర్ వి.పి. గౌతమ్



9లో...

## హెచ్3ఎన్2 వైరస్‌తో కలవరం

(మొదటి పేజీ తరువాయి..)

లేదు. దీంతో ఆసుపత్రులకు వెళ్లే వారి స ంఖ్య పెరుగుతుంది. వాస్తవంగా చలిగా ఉన్న ప్రదేశంలో ఈ వైరస్ విస్తరిస్తుందని డాక్టర్లు పేర్కొంటున్నారు. అయితే వేసవిలో వ్యాప్తి చెందడం అందరినీ కలవరపెడుతుంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో డాక్టర్లు ఇప్పటికే ఈ వైరస్‌ను గుర్తించి తీసుకోవాల్సి న జాగ్రత్తలను సూచిస్తున్నారు. దీంతో మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తుందేమోనని ఆందోళన చెందుతున్న జనం జాగ్రత్తలు తీసుకోవడం ప్రారంభించారు. ఏ మాత్రం సదరు వైరస్ లక్షణాలు కనిపించినా డాక్టర్లను సంప్రదిస్తున్నారు. వైరస్ రూపాంతరాలు విచిత్రంగా ఉంటున్నాయని ప్రజలు అంటున్నారు. పగటి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండడం, రాత్రి అవగానే వాతావరణం ఒక్కసారిగా చల్లబడడం వైరస్ వ్యాప్తికి కారణాలుగా పేర్కొంటున్నారు. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి కూడా హెచ్3ఎన్2 వైరస్ త్వరగా వ్యాప్తి చెందుతుందని డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలం టున్నారు. జనం గుమిగూడి ఉండే ప్రదేశాల్లో ఉండకూడదు. మాస్కులు విధిగా ధరించాలి. చేతులు శుభ్రంగా కడుక్కోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. రోగ నిరోధకశక్తి తక్కువగా ఉన్న వారికి ఈ వైరస్ సోకుతున్నందున యాంటీ బయాటిక్స్ ఎక్కువగా వాడవద్దంటున్నారు. వైరస్ తీవ్రత ఉంటుందని ఐసిఎంఆర్ పేర్కొంటుంది. నిర్లక్ష్యం వహిస్తే న్యుమోనియాకు గురి కాక తప్పదంటున్నారు. ఏది ఏమైనప్పటికీ పలుచోట్ల వైరస్ వ్యాపిస్తుం డడంతో గ్రామాల్లో ప్రజలు అప్రమత్తమవుతున్నారు. వైరస్ వ్యాప్తితో పాట ు ప్రచారం కూడా జరుగుతుండడంతో తగిన జాగ్రత్తలు తీసుకునే పనిలో వైరస్ దరి చేరకుండా చూసుకుంటున్నారు.

# చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి

**- ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాత వార్త :**
చట్టసభల్లో మహిళలకు రిజరే ్వషన్లు కల్పించాలని నగర మేయర్ నీరజ శుక్రవారం ఓ ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. చట్ట సభల్లో మహిళల రిజర్వేషన్ల అంశం అనేక ఏళ్లుగా నానుతూనే ఉందన్నారు. ఎన్నికల సమ యంలో జాతీయ పార్టీలు మహిళా రిజర్వేషన్లకు సంబంధించి హామీలు ఇవ్వడం తర్వాత హామీలు తుంగలో తొక్కడం పనిపాటిగా మారిందని తెలిపారు. రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం సైతం ఈ కీలకమైన సమస్య లను పరిష్కరించేందుకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని తెలిపారు. కేంద్రంలో సంపూర్ణ మెజార్టీ ఉన్న బీజేపీ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే మహిళా రిజర్వషన్ బిల్లును పాస్ చేయడం పెద్ద కష్టమేమీ కాద న్నారు. అయినప్పటికీ ఎనిమి దేళ్లుగా ఈ అంశా న్ని కనీసం పట్టించుకోడం లేదని వాపోయారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశాలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ఇప్పటికీ ముఖ్య మంత్రి కేసీఆర్ అనేక కీలక నిర్ణయాలు తీసున్నా రని తెలిపారు. సీఎం దిశానిర్దేశంలో మహిళా సాధికారత పట్ల తమ నిబద్ధతను రాష్ట్ర ప్రభు త్వం వందశాతం రుజువు చేసిందని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కూడా తమ పరిధిలోని మహిళా రిజర్వేషన్ల అంశాన్ని వెంటనే పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. లేదంటే మహిళల సంఘటిత శక్తిలో ఉన్న బలమేంటో కేంద్ర ప్రభుత్వానికి తెలిసేలా పోరాడుతామని పెర్కొన్నారు.

# అధైర్యపడొద్దు..

### బాధ్యులపై చర్యలు తీసుకుంటాం

### జిల్లా కలెక్టర్ కె.శశాంక

**మహబూబాబాద్,మార్చి10,ప్రభాతవార్త:**
విద్యార్థినిలు అధైర్యపడొద్దని జిల్లా కలెక్టర్ శశాంక భరోసా కల్పించారు. శుక్రవారం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. నిత్యం వైద్యులు అందుబాటులో ఉంటారని విద్యార్థినులు ధైర్యాన్ని కోల్పోవద్దని అన్నారు. అంతకుముందు కలెక్టర్ ధర్మన్నకాలనీలో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థినులు అస్వస్థతకు గురికావడానికి గల కారణాలను హాస్టల్ అధికారులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ నిర్వహణ, వంటగదిలోని బియ్యాన్ని స్వయంగా పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థినులకు ఎలాంటి అపాయం లేదని వైద్యులు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షల సమయం ఆసన్నమైందని ఈ సమయంలో విద్యార్థినిలకు ధైరాన్ని ఇవ్వాలని సూచించారు. విద్యార్థినులు అస్వస్థతకు గురికావడంపై విచారణ చేపట్టామని బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారి రామారావు, వైద్యశాఖ అధికారి హరీష్‌రాజ్, జనరల్ హాస్పిటల్ పర్యవేక్షణ అధికారి శ్రీనివాస్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి వెంకట్రాములు, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, వైద్యులు జగదీష్, డిఈ ఉపేందర్, జెండర్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ భవాని, ఉప వైద్యాధికారి ఉమాగౌరి ఉన్నారు.





## వేసవిలో ఆరోగ్యంపై దృష్టిపెట్టాలి

### జిల్లా విద్యాధికారి హరీష్‌రాజ్

**మహబూబాబాద్,మార్చి10,ప్రభాతవార్త:**
రానున్నది వేసవికాలం అని వాతావరణ మార్పు వలన అనేక ఆనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ప్రతి ఒక్కరు కూడా ఆరోగ్యంపై దృష్టిపెట్టాలని జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజ్ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో వాతావరణ మార్పు, ఆరోగ్యప్రభావాల పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వాతావరణ తీవ్రత, తీవ్రమైన వేడి సంబందిత అనారోగ్యం గుండెదమనులు చెడిపోవుట, పర్యావరణ కాలుష్యం నీరు, ఆహర సరఫరాల ప్రభావాల వలన మానసిక ఆరోగ్య ప్రభావం, పోషకాహార లోపం, అతిసారవ్యాదులు సంభవిస్తాయన్నారు. వాయుకాలుష్యంకు గురికాకుండా ముఖ్యంగా ఇంటి లోపలే ఉండడం, వంటచేయడానికి పోగరాని ఇందనాన్ని వాడాలని, శ్వాసతీసుకోవడం ఇబ్బంది, చాతిలో నొప్పి సంభవిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. గుండెజబ్బులు ఉన్నవారు మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా పొగాకు ఉత్పత్తులను వాడకూడదని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష, వైద్యులు ఉమాగౌరీ, మురళీధర్,సుధీర్, ఐసిడెమో కెవి రాజు, డిపివో రుక్మద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా ప్రజాప్రతినిధులకు ఆటల పోటీలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన మహిళా ప్రజాప్రతినిధులకు, మండల పరిషత్ ప్రజా ఉద్యోగులకు స్నేహ పూర్వక ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం ఎంపీడీవో చంద్రమౌళి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధుల పదవి కాలం నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుని 5వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా ఈ ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు కబడ్డీ, టెన్నికాయిన్, షెటిల్, మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ స్పూన్, త్రాడు లాగుట, తదితర పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆటల పోటీల్లో పాల్గొనే ప్రజాప్రతినిధులు, మండల పరిషత్ మహిళా ఉద్యోగులు సోమవారం సాయంత్రంలోపు మండల పరిషత్ మహిళా ఉద్యోగస్తురాలు జీ.శ్రావణికి అందజేయాల్సి ందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## జనచైతన్య యాత్రకు సంఘీభావం


**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన వంట గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని కోరుతూ తెలంగాణ ఉద్యమ కారుడు ప్రకాష్ ఆధ్వర్యంలో చేపట్టిన జనచైతన్య యాత్రకు దుమ్ముగూడెం బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. శుక్రవారం లక్ష్మీనగరం గ్రామానికి చేరుకున్న ఉద్యమకారుడు ప్రకాష్ జనచైతన్య యాత్రలో సంఘీభావం తెలిపి కేంద్ర ప్రభుత్వం సామాన్య మానవుడిపై మోయలేని భారాన్ని, గ్యాస్, పెట్రోల్, డిజీల్ ధరల ద్వారా వేసిందని పలువురు బిఆర్ఎస్ నాయకులు దుయ్యబట్టారు. ఈ సంఘీభావం తెలిపిన వారిలో ఆ పార్టీ నాయకులు ఎం.డీ.జానిపాషా, సోడె తిరుపతిరావు, దామెర్ల శ్రీనివాసరావు, నాగరాజు, తదితరులు ఉన్నారు.

## బీఎస్పీ మధిర అసెంబ్లీ ఇన్‌చార్జి, అధ్యక్షులుగా పల్లెపొంగు విజయ్, దారెల్లి రమేష్ నియామకం

**స్తంభాద్రి, ప్రభాతవార్త**



బహుజన సమాజ్ పార్టీ మధిర అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ముదిగొండ మండలం న్యూలక్ష్మీపురం గ్రామానికి చెందిన పల్లెపొంగు విజయ్, అధ్యక్షులుగా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన దారెల్లి రమేష్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో ఈ మేరకు వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు ఇచ్చిన పార్టీ జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేందర్ సాహుకి కృతజ్ఞతలు తెలిపారు. బీఎస్పీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

## నాగుర్ల వెంకన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు

**నడికూడ,ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు జన్మదినం సందర్బంగా నడికూడ మండలానికి చెందిన పలువరు హన్మకొండలోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీసీ నాయకుడు వరికెల కిషన్‌రావు,ఆరె సంక్షేమ సంఘం నడికూడ మండల అద్యక్షుడు లోకటి నగేష్,ఏండిగ వెంకటేశ్వర్లు,వాంకె రాజు,ఇటుకాల నర్సింగారావు,బండి రవికుమార్,పలువురు ముదిరాజులు అలాగే నర్సక్కపల్లి గ్రామానికి చెందిన కా ంగ్రేస్ పార్టీ నడికూడ మండల అద్యక్షుడు బుర్ర దేవెందర్‌లు ఉన్నారు.

# సామాజిక రుగ్మతలను ఎదిరించిన మొదటి మహిళ సావిత్రిబాయిపూలే

కామేపల్లి, ప్రభాతవార్త :

సమాజంలోని దురాచారాలను, అస్పృశ్యతను, మహిళలపై నిర్బంద, కట్టుబాట్లను ఎదిరించి దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా స్త్రీలను చైతన్య పరిచిన వీరవనిత సావిత్రిబాయిపూలే అని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్‌తో పాటు బీసీ సంఘాల నాయకులు సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ.... సావిత్రిబాయి పూలే



గొప్ప సామాజిక మార్గదర్శకురాలని, ఆనాడు వివక్షకు గురౌతున్న స్త్రీలను చూసి చదువు లేకపోవడం వల్ల స్త్రీలు విజ్ఞానవంతులు కాకపోవటం వలన అన్యాయాలకు గురౌతున్నారని భావించి ,తన భర్త జ్యోతిరావుపూలే సహకారంతో ఆనాటి సనాతన వాదులను ఎదిరించి రాత్రిపూట పాఠశాల స్థాపించి దొంగతనంగా స్త్రీలకు విద్యాబోధన చేసిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని, అంటువ్యాధి వచ్చిన సమయంలో ఎంతో మంది పేదవారిని ఆదరించారని, అదే అంటువ్యాధితో 66సంవత్సరాల వయస్సులో కన్నుమూశారని, అయినా ఇప్పటికి ఆమె చూపిన మార్గదర్శకత్వంతోనే స్త్రీలు చైతన్యవంతమైయ్యారని పేర్కొన్నారు. ఆమె యొక్క ఆశయాలను స్త్రీలు సాధించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబునాయక్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్ మాదిగ, బీసీ సంఘం నాయకులు రాయల బిక్షమయ్య, గుగులోత్ రాంజీ, ఎస్సీ, ఎస్టీ, బీసీల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను సత్కరించిన ఎంపిపి



అశ్వారావుపేట రూరల్, మార్చి 10 ప్రభాతవార్త:

మన ఊరు మన బడి పనులపై సమీక్షకు విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్‌ను స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి శుక్రవారం శాలువాలతో సత్కరించడం జరిగింది. సమీక్షకు విచ్చేసిన కలెక్టర్‌ను చాంబర్‌కు ఆహ్వానించి సత్కరించి జ్ఞాపిక అందజేశారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సంబంధించి మురుగు నీరు బయటకు పోయేందుకు గాను డ్రైనేజీ లేక విద్యార్థులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కావున డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని, ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ కలెక్టర్ అనుదీప్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విద్యాధర్‌రావు పాల్గొన్నారు.

## ముత్తయ్యకు నివాళ్లు

కామేపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:

మండల బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు గుండ్ల రవిబాబు తండ్రి గుండ్ల ముత్తయ్య మరణించడంతో జాస్తిపల్లి గ్రామంలో వారి నివాస గృహాన్ని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ ప్రతినిధులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ముత్తయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ముత్తయ్యచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు సమన్వయ సమితి కన్వీనర్ అంతోటి అచ్చయ్య, కొత్త లింగాల కోట మైసమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, కామేపల్లి మండల బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆడెపు బిక్షపతి, కామేపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాటిబండ్ల ప్రసాద్, జాస్తిపల్లి ఉప సర్పంచ్ బత్తుల పుల్లయ్య, నాయకులు బత్తుల వెంకటస్వామి, ఆదూరి ప్రసాద్ పాల్గొన్నారు.

## రవన్న స్మారకోపన్యాసా సభకు వెళ్లిన ప్రజాపంథా నేతలు

కామేపల్లి, మార్చి 10 ప్రభాతవార్త :

భారత విప్లవోద్యమ నేత, ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 7వ, వర్ధంతి సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఫాసిజం ప్రమాదంలో భారతదేశం అంశంపై జరిగిన స్మారకోపన్యాసా సభకు ప్రజాపంథా కామేపల్లి, కారేపల్లి సంయుక్తమండలాలకమిటీనాయకులు తరలివెళ్ళారు. తరలివెళ్లిన వారిలో ఆవుల అశోక్, గుమ్మడి సందీప్, ఎన్‌వి రాకేష్, లక్ష్మీనర్సు, బిక్కసాని భాస్కర్, లకుపతి, రాజు, భాస్కర్, సత్తార్ ఉన్నారు.

## నెల మొదటి తేదీనే వేతనాలు చెల్లించాలి

కామేపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:

ఉపాధ్యాయ, ఉద్యోగులకు నెల మొదటి తేదీన చెల్లించాల్సిన వేతనాలు 10వ, తేదీ వచ్చినా జమ కాకపోవటం సర్కార్ అసమర్ధతను చాటుతుందని టీఎస్ యుటీఎఫ్ మండల కమిటీ శుక్రవారం విమర్శించింది. ఈ కుబేర్‌లో ఉన్న పెండింగ్ బిల్లులన్నింటిని చెల్లించాలని మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. నర్సింహారావు, వి. శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ప్రతి నెల మొదటి తేదీ నాడు వేతనాలు చెల్లించాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికినీ రోజుకు కొన్ని జిల్లాల చొప్పున వాయిదాల పద్ధతిలో వేతనాలు చెల్లించడమేమిటని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని, ప్రతి నెలా మొదటి తేదీ నాడు వేతనాలు, పెన్షన్లు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

## చక్రస్నానంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు



అన్నపురెడ్డిపల్లి, మార్చి 10, ప్రభాతవార్త

శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో ఘనంగా ముగిసాయి. ఉదయం చతుస్థానార్చన, మహాపూర్ణాహుతి, బలిహరణము, మహాకుంభప్రోక్షణ, చక్రస్నానము, మహానివేదన కార్యక్రమాలను, సాయంత్రం శ్రీ పుష్పయాగం, దేవతోద్వాసన, ద్వాదశప్రదక్షణలు, మూకబలి, ధ్వజ అవరోహణం, శ్రీ స్వామివారి శృంగార డోలోత్సవం, పండిత సన్మానం లను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా యజ్ఞాచార్యులు గిరిధరాచార్యులు మాట్లాడుతూ ఆరు రోజులపాటు నిర్వహించిన వార్షిక బ్రహ్మోత్సవాలు చక్రస్నానంతో పరిసమాప్తి అయ్యాయన్నారు. సాంప్రదాయ రీతిలో జరిగిన ఈ కార్యక్రమాలలో పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేసిన మ్యూజికల్ నైట్ భక్తులను అలరించింది.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

అన్నపురెడ్డిపల్లి, మార్చి 10, ప్రభాతవార్త

నేడు అనగా శనివారం ఉదయం 8 గం॥ల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు మండలంలోని పలుగ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఇన్‌చార్జ్ అసిస్టెంట్ ఇంజనీర్ నరసింహారావు శుక్రవారంఒక ప్రకటనలో తెలియజేశారు. 11 కే.వి విద్యుత్ లైను మరమ్మత్తుల కారణంగా అన్నపురెడ్డిపల్లి, వెంకటాపురం, తొట్టిపంపు, ఒడ్డుగూడెం గ్రామాలకు విద్యుత్‌ను నిలిపివేయటం జరుగుతుందని, విద్యుత్ వినియోగదారులుసహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

## రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



పెనుబల్లి రూరల్, మార్చి 10, ప్రభాతవార్త:

రైతుల సమస్యలను పరిష్కరించాలని బీజేపీ కిషాన్ మోర్చా ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం దీక్ష చేపట్టారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రూ. లక్ష రుణ మాఫీ వెంటనే చేయాలని, రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, ధరణి పోర్టల్‌లో ఎదరైన సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందజేసి నాయకులు దీక్షకు కూర్చకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న దళిత మోర్చ జిల్లా కార్యదర్శి మాడుగుల చిన్ని కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఒరుగంటి రాము, మండల బీజేపీ అధ్యక్షులు బొర్ర నర్సింహారావు, కిసాన్ మోర్చ కార్యదర్శి నాయుడు గోవర్ధన్, సుంకరి సత్యనారాయణ, పేర్ల మహేష్, శ్రీనివాస చారి, ఎండి ఈసూబ్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ట్రాలీ ఆటో కింద పడి చిన్నారి మృతి

టేకులపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని కోయగూడెం పంచాయతీలో ట్రాలీ ఆటో కింద పడి చిన్నారి మృతి చెందిన సంఘటన శుక్రవారం హన్మతండా గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం హన్మతండా గ్రామానికి చెందిన గుగులోత్ ప్రసాద్, శ్యామల దంపతులు రెండవ కుమార్తె రిషిక (5) ఇంటి వద్ద అడుకుంటుం ఉండగా ఈ క్రమంగా గ్రామంలో ఉల్లిగడ్డలు అమ్మటానికి ట్రాలీ ఆటొ వచ్చింది. గ్రామంలోని మహిళలు ట్రాలీ చుట్టూ గుమ్మిగుడి ఉల్లిగడ్డలను కొంటున్నరు. ఈ క్రమంలో ఆడుకుంటున్న ఐదెళ్ల చిన్నారి ట్రాలీ ఆటో కిందికి వెళ్లడంతో ఆది గమనించని ట్రాలీ డ్రైవర్ ముందుకు వెళ్లాడు. దీంతో చిన్నారి తీవ్ర గాయాలై అక్కడిక్కడే మృతి చెందిన్నట్లు తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమణా రెడ్డి తెలిపారు. చిన్నారి మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి.

## జిల్లా కలెక్టర్‌కు సిపిఐ నాయకులు వినతి



అశ్వారావుపేట టౌన్, మార్చి 10 ప్రభాతవార్త:

అశ్వారావుపేట విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్‌కు మండలంలో పలు సమస్యలపై మండల సిపిఐ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అశ్వారావుపేట పట్టణంలో ఉన్న 2500ల నిరుపేదలైన బడుగు బలహీన వర్గాల వారికి ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, స్వంత స్థలం కలిగిన వారికి రూ. 3లక్షలు మంజూరి చేయాలని, పోడు భూములకు కొన్నిచోట్ల సర్వే జరగలేదని అట్టి వాటిని వెంటనే సర్వే జరిపించి పట్టాలు ఇవ్వాలని కోరారు. అశ్వారావుపేట పట్టణంలో సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం వెంటనే ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రం కొత్తగూడెం వెళ్ళుటకు పేట నుండి ఆర్‌టిసి బస్ సౌకర్యాని న్ని మెరుగు పర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో గన్నెన రామకృష్ణ, సయ్యద్ రఫీ, సత్యనారాయణ, నాగేంద్రబాబు, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ చైర్మన్ పదవి ఆదివాసీలకే కేటాయించాలి



అశ్వారావుపేట రూరల్, మార్చి 10 ప్రభాతవార్త:

మండలంలోని వినాయకపురం శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి ఆలయ చైర్మన్ పదవిని ఆదివాసీలే కేటాయించాలని ఆదివాసీ సంఘ నాయకులు పాయం దుర్గారావు డిమాండ్ చేశారు. 5వ షెడ్యూల్ ఏరియాలో పీసా కమిటి గ్రామ సభ తీర్మానం చేసి చైర్మన్ పదవి ఆదివాసీలను ఎన్నుకోవాల్సి ఉండగా దేవస్థాన నిర్వహణ అధికారి ఆదివాసీ చట్టాలను తుంగలో తొక్కి ఏకగ్రీవంగా గిరిజనేతరులను దొడ్డిదారిన ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేయించారని అన్నారు. ఆ పదవిని వెంటనే రద్దు చేసి ఆదివాసీలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇదే విషయంపై ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూనెం వెంకటస్వామి, ఊకే ముత్తయ్య, సోడె ధర్మరాజు, కొవ్వాసి హరిబాబు, కామేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## రైతుల సమస్యలు తీర్చాలని బీజేపీ ఆధ్వర్యంలో నిరసన

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:*



భద్రాచలం భారతీయ జనతా పార్టీ మండల కమిటీ కిసాన్ మోర్చా అధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రములోని రైతుల సమస్యలపై తహసిల్దార్ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రైతు రుణాలను వడ్డీతో సహా చెల్లించాలని, ధరణి పోర్టల్‌లోని లోపాలను సరిచేసి రైతులకు మేలు చేసే విధంగా ధరణి పోర్టలను రూపొందించాలని, రైతులకు 24 గంటలు విద్యుత్ సప్లై చేయాలని, రైతు పండించిన పంటలను కాపాడాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గుర్రముచ్చు జయరాజు, మండల అధ్యక్షులు మునిశెట్టి రామ్మోహన్‌రావు, సీనియర్ నాయకులు అవుల సుబ్బారావు, మండల కార్యదర్శి అప్పారావు, మండల ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాసరావు, కాకా వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హోరీ హోరీగా సాగుతున్న క్రికెట్ పోటీలు

### -5వ రోజుకు చేరిన మండల క్రికెట్ టోర్నమెంట్



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామంలో ఆదివాసీ ఉద్యోగస్తుడు కొర్సా వెంకటేశ్వర్లు (సివిల్ ఇంజనీర్) ఆర్థిక సహాయంతో జరుగుతున్న మండల స్థాయి క్రికెట్ పోటీలు హోరా హోరీగా సాగుతున్నాయి. శుక్రవారం నాటికి టోర్నమెంట్ పోటీలు 5వ రోజుకు చేరుకోగా తొలిమ్యాచ్‌ను లక్ష్మీనగరం లెజెండ్ వర్సెస్, టీచర్స్ టీం తలపడగా ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో లక్ష్మీనగరం లెజెండ్ టీం విజయం సాధించింది. ఆ టీంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన క్రీడాకారుడు బొల్లే రాంబాబుకు (సాక్షి రిపోర్టర్)కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును దుమ్ముగూడెం ప్రెస్‌క్లబ్ చైర్మన్ కర్రి సురేష్‌కుమార్ (వార్త రిపోర్టర్) విలేకర్లు మచ్చా వెంకటరమణ, కెల్లా అశోక్‌కుమార్‌బాబు, చేతులమీదుగా అందించారు. మరొక మ్యాచ్‌లో నారాయణరావుపేట వర్సెస్ చింతలగూడెం మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో చింతలగూడెం టీం విజయం సాధించగా మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌ను ఆ టీం ఆటగాడు రవికి పర్ణశాల ఎంపీటీసీ భీమరాజు, నడికుడి ఎంపీటీసీ సోడి తిరుపతిరావు, దుమ్ముగూడెం ఏఎస్సై సత్యనారాయణ చేతులమీదుగా అందించారు. ఆదివాసీ నాయకులు, పాండ్రు హేమసుందర్, సత్యనారాయణ, మల్లుదొర, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పక్షాలపై కేసుల దాడి.. ప్రజలపై ధరల దాడి..

### -బిఆర్ఎస్ నాయకులు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



మండల పరిధిలోని లక్ష్మీపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రతిపక్షాలపై కేసుల దాడి.. ప్రజలపై ధరల దాడి.. ఇవి తప్ప కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో దేశంలో బీఆర్ఎస్ పురోగమిస్తున్న విధానం, దేశంలో మిగిలిన ఏ రాష్ట్రాలలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధితో, సంక్షేమ పథకాలతో, కేసీఆర్, బీఆర్ఎస ఒక అజేయమైన శక్తిగా ఎదగడం సహించలేని నరేంద్ర మోడీ, ఇక ప్రజా క్షేత్రంలో కేసీఆర్‌తో తలపడలేమని దొంగ నాకాలకు తేరలేపాడు. కేసీఆర్‌ని డైరెక్ట్‌గా ఎదుర్కొనే దమ్ములేక తన జేబు సంస్థ ఈడీ ద్వారా ఎమ్మెల్సీ కవితకు సమన్లు పంపాడు. ఇవి ఈడీ సమన్లు కాదు, కచ్చితంగా మోదీ సమన్లు. ఇదీ రాజకీయంగా చేసే చిల్లర ప్రయత్నం. సీబీఐ, ఈడీ, ఐటీ కేంద్రం చేతుల్లో కీలుబొమ్మలు. అదానీ లాంటి బినామీలను అడ్డుపెట్టుకుని సంపాదించిన అడ్డమైన దొంగ సొమ్ముతో ప్రజల పక్షాన నిలబడ్డ పార్టీలను చీల్చి, లొంగని వారిపై ఈడీ, సీబీఐ దాడులు చేయించడమే పనిగా పెట్టుకుంది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ఇలాంటి పిట్ట బెదిరింపులకు తెలంగాణ సమాజం తలవంచదు, భయపడదు, ఖబడ్దార్ నరేంద్ర మోడీ, ఇప్పటికైనా ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను, ప్రజా ప్రభుత్వాలను కూల్చడానికి, స్వార్థ ప్రయోజనాలను వాడితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, ఏఎంసీ చైర్మన్ పోడియం ముత్యాలమ్మ, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోడియం నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీని జయప్రదం చేయండి -వ్యకాస

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, రైతు సంఘాల ఆధ్వర్యంలో మండల సదస్సు భయ్యా రాము, బర్ల తిరుపతయ్య అధ్యక్షతన జరిగగా .. జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపీ ప్రభుత్వం కార్మికులను రైతులను, వ్యవసాయ కార్మికులను పేదరికంలోకి నెట్టేస్తుందని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ఏప్రిల్ 5న ఢిల్లీలో జరుగుతుందని తెలియజేశారు. సుమారు 5 లక్షల మందితో బిజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెరుగుతున్న ధరలు తగ్గించాలని, గ్యాస్ పెట్రోల్, డీజిల్ కార్మిక హక్కులను కాలరాస్తున్న సందర్భంగా సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన పెద్ద ఎత్తున ఢిల్లీలో ధర్నా చేయడం జరుగుతుందని, ఈ ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. డేగల శ్రీను, పుట్టి వెంకటేశ్వర్లు, తోకల రమణయ్య, తోకల అచ్చయ్య, శ్యాంకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జనచైతన్య యాత్రను జయప్రదం చేయండి

### -సీఐటీయు మండల కన్వీనర్ తిరుపతిరావు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



దేశభక్తి ముసుగులో మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజాస్వామ్యానికి రాజ్యాంగ సూత్రాలకు వ్యతిరేకంగా అధర్మ పరిపాలన సాగిస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ పెట్రోల్, డిజిల్, వంటగ్యాస్, ఉప్పులు, పప్పులు తదితర నిత్యావసరాల ధరల పెరుగుదలకు నిరసనగా ఈనెల 17 నుండి 29 వరకు వరంగల్ నుండి భద్రాచలం మీదుగా సాగే సిపిఎం జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని, ఈ యాత్రలో రాష్ట్ర నాయకులు పాల్గొంటారని సిఐటియు మండల కన్వీనర్ బర్ల తిరుపతిరావు పిలుపునిచ్చారు. శుక్రవారం మొరంపల్లి బంజర, జింకలగూడెం ప్రాంతాలలో ప్రచారం ప్రారంభించి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సమాఖ్య వ్యవస్థను ఎలా నాశనం చేస్తుందో ప్రజలకు చెప్పడమే ఈ యాత్ర లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, అనిల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత యాదవ మహాసభ మండల కమిటీ ఎన్నిక

### -అధ్యక్షులుగా చేతుల వీర్రాజు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండల మహాసభ కమిటీని శుక్రవారం లక్ష్మీపురం గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అఖిలభారత యాదవ్ మహాసభ మండల మాజీ అధ్యక్షులు గల్లా సైతేశ్వరావు యాదవ్ అధ్యక్షతన ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కౌడగాని పరమేష్ యాదవ్, వల్లపు యాకయ్య యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోదాడ శ్రీనివాస్ యాదవ్, జిల్లా నాయకులు భూరం శ్రీనివాస యాదవ్‌ల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చేతుల పెద్ద వీర్రాజు యాదవ్, ఉపాధ్యక్షులుగా మర్లపాటి నాగేశ్వరావు యాదవ్, పాండవుల దర్గయ్య యాదవ్, గొల్ల వెంకన్న యాదవ్, బొల్లు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా డేగల ధర్మరాజు యాదవ్, సహాయ కార్యదర్శిలుగా మేకల వలరాజు యాదవ్, బోలా రామకృష్ణ యాదవ్, బోళ్ల శ్రీశైలం యాదవ్, కోశాధికారిగా వీరబోయిన సంజీవరావు యాదవ్, సహాయ కోశాధికారిగా బుస్కాని నరేష్ యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా భూరం మల్లేష్ యాదవ్, కందుల రాము యాదవ్, ప్రచార కార్యదర్శులుగా అరటికాయల నాగేశ్వరరావు, బండారు సోమయ్య, వేల్పుల మనోజ్, నిమ్మల నరసింహారావు, కార్యవర్గ సభ్యులుగా తాటికాయల సతీష్, దాసరి సాయి, ఎర్రగొర్ల శ్రీను, మేకల నరసింహారావు, బోయిన బాలరాజు, బెల్లి శ్రీను, మద్దిబోయిన వెంకన్న, యలం సతీష్, ఉప్పెర్ల కరుణాకర్, బాసిపోయిన సాంబశివరావు, సింగబోయిన దునియాలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యువత అధ్యక్షులు గోడపర్తి రాంబాబు యాదవ్, యూత్ ప్రధాన కార్యదర్శి జంగా శ్యాంకుమార్ యాదవ్, నాయకులు మోహన్‌రావు యాదవ్, శ్రీను యాదవ్, వంశీ యాదవ్, రాంబాబు యాదవ్, రామకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంఅగ్నిగుండంగా మారుద్ది అనొచ్చా...?



*ఎర్రుపాలెం, మార్చి 10, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రజల సంక్షేమమే పరమావధిగా పాలన కొనసాగించాల్సిన మంత్రే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతి అనడం దేనికి నిదర్శనమో ఆలోచించాలి. కేసీఆర్ కుటుంబాన్ని ఇబ్బంది పడితే రాష్ట్రం అగ్నిగుండమే అవుతండుదని తెలంగాణ రాష మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చేసిన ప్రకటన మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారు నర్సింహారావు శుక్రవారం తీవ్రంగా ఖండించారు. మహిళాదినోత్సవం రోజు ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులు జారీ చేయడాన్ని మంత్రి వ్యక్తిగతంగా ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం విధితమే. ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్టాలు, న్యాయవ్యవస్థలు వాటి పని అవి చేసుకోపోయే స్వేచ్ఛ ఉందనే విషయాన్ని మంత్రే గ్రహించకపోవడం అత్యంత దారుణం. రాష్ట్ర అగ్నిగుండం అవుతుందంటే రాష్ట్ర ప్రజలు ఎక్కడుంటారో ఆ మంత్రికి తెలియనిధిగా కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఉపాధ్యక్షులు కడియం శ్రీనివాసరావు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, నాయకులు మల్లెల లక్ష్మణరావు, కంచర్ల వెంకటనర్సయ్య, దేవరకొండ శ్రీనివాసరావు, గుడేటి బాబురావు, దేవరకొండ ఏడుకొండలు, దేవరకొండ చిన్న వెంకటేశ్వర్లు, దేశపోగు రోశయ్య పాల్గొన్నారు.

## నారాయణ ఆశయ సాధనకు పాటు పడాలి



*చింతకాని, మార్చి 10, ప్రభాతవార్త :*

సీపీఐ సీనియర్ నాయకులు పంది నారాయణ ఆశయ సాదనకు కార్యకర్తలు పాటుపడాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు కార్యకర్తలకు శుక్రవారం పిలుపునిచ్చారు. నాగిలిగొండ గ్రామంలో నారాయణ 35వ వర్ధంతి సందర్భంగా గ్రామంలో కోలాటం, డప్పు నృత్యాలతో గ్రామపుర విధుల్లో ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ.. దురదృష్టవశాత్తు 1988 మార్చి 10న జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికలలో ప్రత్యార్థుల చేతిలో మరణించారని, నాగిలిగొండ గ్రామంలోనే కాకుండా ఖమ్మం పాత తాలుకాలో పార్టీ నిర్మాణానికి శక్తి వంచన లేకుండా పనిచేశారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమలో సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జమ్ముల జితేందర్‌రెడ్డి, కొండపర్తి గోవిందరావు, తోట రామాంజనేయులు, ఏపూరి రవీంద్రబాబు, మందడపు రాణి, పవులూరి మల్లికార్జున్‌రావు, పగిడిపల్లి ఏసు, అబ్బురి మహేష్, కూచిపూడి రవి, పదిమల వెంకటనర్సయ్య, రాము, కోపూరి విజయ్, లు ఎస్‌కె చిన్నజాన్, దమ్మాలపాటి శ్రీను, అద్దంకి ఏలీయా, చాట్ల బాబు, చాట్ల రమేష్, బలుగిరి సుధాకర్, మాజీ సర్పంచ్ వేపూరి పద్మ, చాట్ల యేసు, పంది పులయ్య, పంది శేఖర్, కొమ్ము పిలిప్, చాట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షుడిగా దారెల్లి

*చింతకాని, మార్చి 10, ప్రభాతవార్త :*



బహుజన సమాజ్ పార్టీ మధిర నియోజకవర్గ అధ్యక్షుడిగా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన దారెల్లి రమేష్‌ని ఏకగ్రీవంగా శుక్రవారం నియమించారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేందర్ సాహూ ఒక ప్రకటనలో తెలిపారు. చింతకాని మండలంలో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో అనేక ప్రజా సమస్యలపై పోరాటాలు చేసి పార్టీ బలోపేతం కోసం నిరంతరం పనిచేస్తున్న దారెల్లి రమేష్ సేవలు గుర్తించి నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.

## జడ్పీహెచ్ఎస్ మామునూరుకు గేమ్స్ మెటీరియల్



*ఎర్రుపాలెం, మార్చి 10, ప్రభాతవార్త :*

ఎర్రుపాలెం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మామునూరుకు ప్రభుత్వం కేటాయించిన రూ. 10వేలు గేమ్స్ స్పోర్ట్స్ మెటీరియల్ శుక్రవారం గ్రామ సర్పంచ్ మారబత్తుల మోహన్‌రావు, ఎస్ఎంసీ చైర్మన్ షేక్ మొగలాలి చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రభుత్వం కేటాయించిన మెటీరియల్ వాలీబాల్, ఫుట్‌బాల్, క్రికెట్ కిట్, స్కిప్పింగ్స్ రోప్స్, క్యారంబోర్డు, చెస్ బోర్డు, టెన్నికాయిట్ నెట్, వాలీబాల్ నెట్, షార్ట్‌పుట్ అవసరమైన క్రీడా సామాగ్రిని కొనుగోలు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్ పేర్కొన్నారు. అలానే ప్రభుత్వం ప్రవేశపెట్టిన 10వ తరగతి విద్యార్థుల అల్పాహారాన్ని కూడా విద్యార్థులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బేతు శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఆమంచి సత్యనారాయణ, బద్రు నర్సింహారావు, రమాదేవి, సునీత, సతీష్, వ్యాయామ ఉపాధ్యాయులు జమలయ్య, కాంతమ్మ, రామకృష్ణంరాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతలను అభినందించిన సీడీపీవో



*కామేపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల వెంకటలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం నిర్వహించిన కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు స్థాయి అంగన్వాడీల సమావేశంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అవార్డులు స్వీకరించిన అవార్డు గ్రహితలను ప్రాజెక్టు ఆఫీసర్ నారపరాజు దయామణి అభినందించారు. సూపర్‌వైజర్ రమాదేవి, కామేపల్లి హరిజనవాడ అంగన్వాడీ టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ, మరికొంత మంది అంగన్వాడీ టీచర్లను అభినందించి వారి పనీతరును ప్రసంశించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ సూపర్‌వైజర్‌గా రమాదేవి, ఉత్తమ అంగన్వాడీ టీచర్‌గా పిడమర్తి ఉపేంద్రమ్మ తదితరులు అవారున్డు స్వీకరించటం హర్షణీయమన్నారు. మరీంత బాధ్యతగా పనిచేసి వృత్తికే వన్నె తెచ్చి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. తొలుత అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా సిడిపివో దయామణిని ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడి సూపర్‌వైజర్లు, అంగన్‌వాడి టీచర్లు శాలువా కప్పి ఘనంగా సన్మానించి ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి, కారేపల్లి, ఏన్కూరు మండలాల సూపర్‌వైజర్లు వి. లలితమ్మ, వెంకటమ్మ, బి. వెంకటమ్మ, పార్వతి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఉత్తమ అంగన్వాడీ టీచర్

### ఉపేంద్రమ్మను అభినందించిన సీడీపీవో, సూపర్‌వైజర్లు



*కామేపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:*

కామేపల్లి హరిజనవాడ అంగన్వాడీ టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మను సీడీపీవో నారపరాజు దయామణి, సర్కిల్ సూపర్‌వైజర్ వి. లలితమ్మ అభినందించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఉత్తమ అంగన్వాడీ టీచర్ అవార్డును ఉపేంద్రమ్మ స్వీకరించడంతో ఆమెను శుక్రవారం కామేపల్లి మండలం ముచ్చర్ల వెంకటలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కామేపల్లి ప్రాజెక్టు స్థాయి అంగన్వాడీల సమావేశంలో వారు అభినందించారు. ఉపేంద్రమ్మ సేవలను ప్రశంసించారు. మరీంతగా రాణించాలని తద్వారా వృత్తికి వన్నె తెచ్చి అందరికి ఆదర్శంగా నిలవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోసూపర్‌వైజర్లు వెంకటమ్మ, బి. వెంకటమ్మ, పార్వతి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.




## నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించాలి...

*ఎర్రుపాలెం, మార్చి 10, ప్రభాతవార్త :*

నెల మొదటి తేదీకి చెల్లించాల్సిన వేతనాలు 10వ తేదీ వచ్చినా జమ కాకపోవటం ప్రభుత్వ అసమర్ధతను చాటుతుందని టీఎస్ యుటీఎఫ్ ఎర్రుపాలెం మండల కమిటీ విమర్శించారు. వేతనాలు సకాలంలో అందకిఎంఐలు చెల్లించాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెనాల్టీలు చెల్లించుకోవాల్సి వస్తుందని, ఈ పరిస్థితిని మార్చి ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలని, ఈ కుబేర్‌లో ఉన్న పెండింగ్ బిల్లులన్నింటిని చెల్లించాలని మండలం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండారు నాగరాజు, అనుమోలు కోటీశ్వరుడు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆలోచనా ధోరణి మార్చుకొని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని, ప్రతి నెలా మొదటి తేదీ నాడు వేతనాలు, పెన్షన్లు చెల్లించాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## స్కాలర్‌షిప్ నిర్వహణ

*బోనకల్, మార్చి 10, ప్రభాతవార్త :*

కేజీబీవీ బోనకల్ పాఠశాలకు చెందిన విద్యార్థిని అయిన ఎస్ మానస 10వ తరగతి ప్రకాశం జిల్లా చిన్న గంజయ్ మండలం సంతారావురు గ్రామస్థుడైన నూన్ రాజశేఖర్ స్కాలర్‌షిప్ పరీక్ష వారి కుమారుడైన నూనె లక్ష్మణ్‌బాబు, ఎపి, తెలంగాణ స్కాలర్‌షిప్ శుక్రవారం నిర్వహించారు. స్కాలర్‌షిప్ పరీక్షలో ఎస్ మానస అత్యున్నత ప్రతిభ కనబరచి మొదటి బహుమతి రూ. 10వేలు గెలుపోందారు. రూ. 10వేలు బహుమతి డబ్బులు నూనె లక్ష్మణ్‌బాబు జీసీడీవో ఉదయశ్రీ చేతుల మీదుగా డబ్బులు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో జీసీడీవో ఉదయశ్రీ, స్పెషల్ ఆఫీసర్ బి కమలవాహిని, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## గోవిందపురం (ఎ)ఇంటింటికి తెలుగుదేశం ప్రారంభం



*బోనకల్, మార్చి 10, ప్రభాతవార్త :*

గోవిందపురం (ఎ) గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని మధిర నియోజకవర్గం కో ఆర్డినేటర్ డా॥ వాసిరెడ్డి రామనాణథం శుక్రవారం ప్రారంభించారు. గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి బొట్టు పెట్టి కరపత్రాలు పంచుతూ సభ్యత్వాలు చేర్పించాలని అన్నారు. 2 దశాబ్దాల పాటు తెలుగుదేశం పార్టీ అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు భాగం రమేష్, మైనేని రవికుమార్, మరీదు, బరకయ్య, మందా నరేంద్ర, కావూరి జనార్ధనరావు, కావూరి శంకర్‌రావు, బొబ్బిళ్ళ తిరుపతిరావు, మయేడేపల్లి కోటేశ్వరరావు, వడ్డెబోయిన సాయి, బొబ్బిళ్ళ వెంకయ్య, సాలె సుందర్‌రావు, అనుబోతు వెంకటనారాయణ, పొట్టపింజర చిన్నజమలయ్య, షేక్ రంజానీబీ, షేక్ సలీం, పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ర్రాష కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన

*ఎర్రుపాలెం, మార్చి 10, ప్రభాతవార్త :*

ఎర్రుపాలెం మండలం స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు శుక్రవారం కిసాన్ మోర్చా రాష్ట్ర సభ్యుడు నూతక్కి నర్సింహారావు, ఏలూరి నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ.... రైతుబంధు రూ. లక్ష లోపు రుణమాఫీ ధరణి పోర్టల్ రైతులకు ప్రధానమంత్రి ఫసల్ భీమా అమలు చేయాలని వారు తెలిపారు. అనంతరం 2024 ఎన్నికలలో బీజేపీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని అధికారంలోకి వచ్చిన తర్వాత ఇవన్నీ అమలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ కోటేశ్వరరావు, మొక్కపాటి శ్రీనివాసరావు, పాపట్ల రమేష్, స్వర్ణాకర్, పుప్పాళ్ళ చంద్రమౌళి, మిరియాల వెంకటేశ్వరరావు, పురం గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.




## మండల వీవోఏలు సీఐటీయూలో చేరికలు

*చంద్రుగొండ, మార్చి 10 - ప్రభాతవార్త:*



చంద్రుగొండ మండల వీవోఏలు సీఐటీయూ యూనియన్‌లో చేరారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డి.వీరన్న మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 16, 17, 18 తేదీల్లో జరిగే వీవోఏల టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వీవోఏలని ప్రభుత్వ ఉద్యోగస్తులకు గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఆన్‌లైన్ విధానం రద్దు చేయాలని కోరారు. మండల కన్వీనర్ చారి, బత్తుల నాగేశ్వరరావు, పెద్ద వెంకటేశ్వర్లు, గ్రామ దీపికలు సంఘం వీవోఏ నాయకులు పాల్గొన్నారు.

## తిప్పనపల్లిలో కంటివెలుగు శిబిరం ప్రారంభం

*చంద్రుగొండ, మార్చి 10 - ప్రభాతవార్త:*



మండలంలోని తిప్పనపల్లి పంచాయతీ కార్యాలయంలో కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ ధరావత్ పార్వతి శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వృద్దులు, వికలాంగులు, కంటి సమస్యలు ఉన్న వారు కంటి వెలుగు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. డాక్టర్ కనకం తనుజ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేశారు. ఎంపీటీసీ లంకా విజయలక్ష్మి, ఉప సర్పంచ్ ధరావత్ రామారావు, కో ఆప్షన్ సభ్యులు ఎస్‌డీ రసూల్, గాదె లింగయ్య, లంకా నర్సింహారావు, చంద్రుగొండ కంటివెలుగు టీమ్ మెడికల్ ఆఫీసర్ రఘునంద సాయిబాబు, హెల్త్ సూపర్‌వైజర్ ఇమాం, ఆప్తాలమిస్టు మాట్ల జయ, పెద్ద లక్ష్మి, చిన్న లక్ష్మి, ఎతిరాజు రాములమ్మ, జర్పుల లక్ష్మి, ధరావత్ అనసూర్యలు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో భాష గణిత సామర్థ్యాలు పెంపొందించేందుకు కృషి చేయాలి

*పాల్వంచ, మార్చి 10 - ప్రభాతవార్త:*

ప్రాథమిక స్థాయిలో విద్యార్థులందరూ తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో, గణిత సామర్థ్యాలు సాధనలో ముందుండేలాగా ఉపాధ్యాయులందరూ కృషజ చేయాలని పాల్వంచ మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ ప్రకాశ్‌రావు అన్నారు. సీతారాంపట్నం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎఫ్ఎల్ఎన్ రిపోర్టులను, ఎఫ్ఏల రిపోర్టులను అడిగి తెలుసుకున్నారు. మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు మొదలవుతాయని, దానికి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఏప్రిల్‌లో జరిగే సంవత్సరిక పరీక్షలకు విద్యార్థులు ప్రిపేర్ చేయించాలని అన్నారు. కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ, ఎఫ్ఎల్ఎన్‌డీఆర్‌పీ శ్రీనివాసరెడ్డిలు పాల్గొని మాట్లాడారు. కాంప్లెక్స్ హెచ్ఎం రాజమౌళి, రామా, సంగమేశ్వరరావు, రామారావు పాల్గొన్నారు.



# వ్యవసాయ రంగం కార్పోరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుదాం

*చంద్రుగొండ, మార్చి 10 - ప్రభాతవార్త:*

వ్యవసాయ రంగం కార్పోరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుదామని, పేదలపై భారాలు మోపుతున్న బీజేపీ ప్రభుత్వంపై సమరశంఖం పూరించాలని తెలంగాణ వ్యవసాయకారఖ్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దేవళ్ల వీరన్న, కొండబోయిన వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఉపాధి హామీ 200 రోజులు కల్పించాలని, రోజు కూలీ రూ.600 ఇవ్వాలని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో సంఘాల ఆధ్వర్యంలో చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల సదస్సును నిర్వహించారు. రాంరెడ్డి, వేణు, వెంకటాచారీ, జంగిలి వెంకటరత్నంల అధ్యక్షతన జరిగిన సమావేశంలో




వారు మాట్లాడుతూ... పేదలపై భారాలు మోపుతున్న బీజేపీ ప్రభుత్వవిధానాలకు వ్యతిరేకంగా సీఐటీయూ, తెలంగాణ వ్యవసాయ కార్మిక, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సమరశంఖం పూరించిందన్నారు. మండల, గ్రామస్థాయిలో విస్రత ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు. మోడీ అధికారంలోకివచ్చాక దేశంలో ప్రభుత్వ రంగం సంస్థలను కార్పోరేట్ కంపెనీలకు దారాదత్తం చేస్తోందని విమర్శించారు. ఏప్రిల్ 5న ఢిల్లీలో భారీ నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నామని, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కార్పోరేట్ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

*కొత్తగూడెం, మార్చి 10 - ప్రభాతవార్త:*



కార్పోరేట్ ఏరియాలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కేసీవోఏ క్లబ్‌లో అంతర్జాతీయ మహిళా దినోతనసవ వేడుకలు మునీలా అధ్యక్షతన నిర్వహించారు. సేవా అధ్యక్షురాలు హరిణి సత్యనారాయణ విశిష్ట అతిథిగా జీఎం పర్సనల్ బసవయ్యలు మాట్లాడుతూ... సృష్టిలో ఆడ మగ వారి వారి విధులకు తగ్గట్టుగా సమానత్వం కలిగి మహిళా మణులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. భారతీయ సంప్రదాయంలో తల్లియే ఆది గురువు అని, పిల్లల ఎదుగుదలకు, సమాజంలో పేరు ప్రతిష్టలకు ముఖ్య కారణం స్త్రీయేనని అన్నారు. అనంతరం పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పీవోలు శివకుమార్, షీటీం ఎస్సై రమాదేవి, మల్లెల ఉషారాణి, వాసాల నాగమణి, పుష్పలత, మీనాకుమారి, శ్రీలత, సుజాత పాల్గొన్నారు.

## సాగులో ఉన్న ప్రతీ ఎకరాకు పోడు పట్టా అందించాలి

*కొత్తగూడెం టౌన్, మార్చి 10 - ప్రభాతవార్త:*

రాష్ట్ర వ్యాప్తంగా పేదల సాగులో ఉన్న ప్రతీ ఎకరాకు పోడు పట్టా జారీ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 4 లక్షల ఎకరాలకు పోడు పట్టాలు జారీ చేస్తామని శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంపై ఆయన స్పందించారు. రాష్ట్రంలో 12.46 లక్షల ఎకరాలు పోడు భూమి పేదల చేతుల్లో ఉందని, అనాదిగా ఈ పోడును సాగు చేసుకుంటూ జీవిస్తున్నారని అన్నారు. 12.46 లక్షలకు సంబంధించి 4.14 లక్షల పోడు సాగుదారులు పట్టాల కోసం ధరఖాస్తు చేసుకున్నారని అన్నారు. ఒక్క భద్రాద్రి జిల్లాలోనే 2.99 లక్షల ఎకరాలు భూమి ఉందని, గిరిజనులందరికీ పోడు పట్టాలు ఇవ్వాలని కోరారు.

## కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

*అశ్వాపురం,మార్చి10,ప్రభాతవార్త.*

రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ప్రజలకు కేసీఆర్ కురిపించిన వరాల జల్లుకు ఆకర్షితులై శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాబిషేకం చేశారు.అందులో ప్రధానంగా స్వంత ఇల్లు నిర్మించుకునేవారికి 4లక్షల రూపాయలు,రెండవ విడుత దళితబంధు ద్వారా నియోజకవర్గంలో 1100మందికి లబ్ది,పోడు భూములకు పట్టాలు, గొర్రెల పథకం వున్నాయి. జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ,వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు వెన్నా అశోక్‌కుమార్, మండల యువజన విభాగం అధ్యక్షులు గద్దల రామకృష్ణ, ఉపాధ్యక్షులు కోరెం రామారావు,మైనార్టి సెల్ మండల అధ్యక్షులు ఎస్‌కే నయీమ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గొర్రెముచ్చు వెంకటరమణ, రామచంద్రాపురం సర్పంచ్ కాకా అశోక్, పాల్గొన్నారు.

# హోరాహోరీగా సాగిన క్రికెట్ టోర్నమెంట్

**- నువ్వా నేనా అన్నట్లు తలపడ్డ క్రీడాకారులు**

**- మొదటి మ్యాచ్‌లో కలెక్టరేట్ టీం, రెండో మ్యాచ్‌లో డీఈవో టీం విజేత**

*కొత్తగూడెం స్పోర్ట్స్, మార్చి 10 - ప్రభాతవార్త:*



వార్తా దినపత్రిక 27వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ తొలి రోజు హోరాహోరీగా సాగింది. నువ్వా నేనా అన్నట్లు క్రీడాకారులు తలపడ్డారు. ఎప్పుడూ తమ విధుల్లో బిజీగా ఉండే ఉద్యోగులు, అధికారులు అందరూ కొద్దిసేపు క్రీడల్లో మునిగిపోయారు. తమ టెన్షన్లను పక్కన పెట్టి మరి పోటీల్లో తలపడ్డారు. మొదటి మ్యాచ్ కలెక్టరేట్, డాక్టర్స్ టీమ్ మధ్య జరిగింది. టాస్ గెలిచి ముందుగా బౌలింగ్‌ను డాక్టర్ టీమ్ ఎంచుకుంది. మొత్తం 15 ఓవర్లకు 7 వికెట్ల నష్టానికి పోయి 95 పరుగులు చేశారు. తరువాత బ్యాటింగ్ చేసిన కలెక్టరేట్ టీమ్ 96 పరుగుల లక్ష్య సాధనలో 12.3 ఓవర్లకు 2 వికెట్ల నష్టానికి లక్ష్యాన్ని చేధించి విజేతగా నిలిచింది. కలెక్టరేట్ జట్టులో చైతన్య 55 పరుగులు చేశారు. 6 ఫోర్లు, 3 సిక్సులు తీశారు. రెండవ మ్యాచ్ మద్యాహ్నం భోజనం అనంతరం ప్రారంభమైంది. ఫారెస్టు, ఎడ్యుకేషన్ జట్ల మధ్య జరిగింది. ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న ఫారెస్టు టీం 15 ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయి 113 పరుగులు చేశారు. తరువాత బ్యాటింగ్ చేపట్టిన డీఈవో టీమ్ 114 పరుగుల లక్ష్యసాధనలో 14.2 ఓవర్లకు 4 వికెట్లు నష్టపోయి 115 పరుగులు తీసి విజయం సాధించారు. రీఫరీగా సన్నీ సోబర్, శరత్, పవన్, కామెంట్రీస్‌గా కాలిద్, పవన్‌లు వ్యవహరించారు.



# మహిళల రక్షణకు చట్టాలు ఉన్నాయి : జడ్జి దీప




*కొత్తగూడెం లీగల్, మార్చి 10 - ప్రభాతవార్త:*
చట్టాల ఉన్ని ఎన్నప్పటికీని మహిళల పట్ల వివక్ష , నిత్యం ఏదో ఒకచోట అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయని మొటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కాసరగడ్డ దీప అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రభుత్వ జూనయర్ కాలేజీలో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, పుట్టబోయేది మగబిడ్డనే కావాలని కోరుకోవడం వంటి ఆలోచన ధోరణి మారాలని అన్నారు. బాలికలను చిన్న వయసులో బాల్య వివాహం జరిపించడం వల్ల వారు అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటారని అన్నారు. మహిళలు అత్తింటి వేదింపులు, అదనపు కట్నం కోసం వేదిస్తూ సెక్షన్ 498 ప్రకారం వారిపైన చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాదరావు, చీఫ్ లీగల్ ఎయిడ్‌డిఫెన్స్ కౌన్సిల్ పురుషోత్తంరావు, డిప్యూటీ కౌన్సిల్ నిరంజన్‌రావు, మహి ప్రతినిధి గాదె సునంద, న్యాయవాదులు తోట మల్లేశ్వరరావు, మెందు రాజమల్లు, కాసాని రమేష్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జ్యోతి విశ్వకర్మ, కళాశాల ప్రిన్సిపాల్ కత్తి రమేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్దంతి

*అశ్వాపురం,మార్చి10,ప్రభాతవార్త.*



భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి సావిత్రిబాయి పూలే వర్ధంతిని శుక్రవారం మొండికుంటలో ఎంపీటీసీ కమటం నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎంపీటీసీ మాట్లాడుతూ కుల,మత బేధాల కతీతంగా సమాజాన్ని ప్రేమించిన ఆమె దేశ తొలి ఆదర్శ ఉపాధ్యాయురాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కరోనా సమయంలో ప్రజలకు ఎనలేని సేవలందించి, రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ అవార్డుతోపాటు, లక్ష రూపాయల రివార్డు అందుకున్న గ్రామానిక చెందిన ఆశావర్కర్ మండల కృష్ణవేణిని శాలువా తో సన్మానించి, మెమెంటో అందజేశారు. నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి, పాల్గొన్నారు

## ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీని జయప్రదం చేయండి




*ములకలపల్లి, మార్చి 10 ప్రభాతవార్త :*
ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని ములకలపల్లిలో వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, తెలంగాణ రైతుసంఘం మండల సదస్సుకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వ విధానాలను అరికట్టాలని, కేంద్రం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని, నిత్యావసర ధరలు కూడా తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు 8 గంటల పనివిధానంగా ఉండగా 12 గంటల పనివిధానం తీసుకువచ్చి ఉద్యోగాలు తగ్గించి పనిభారం పెంచిందని డిమాండ్ చేశారు. ఉపాధికూలీలకు 200 రోజులు పనిదినాలు కల్పించి రూ.600 కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఏప్రిల్ 5న ఎనిర్వహించే ఛలో ఢిల్లీకి పెద్దసంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కాంర్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు, సీఐటీయూ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు దుబ్బ ధనలక్ష్మి, రైతుసంఘం మండల కార్యదర్శి ఊకంటి రవికుమార్, మండల కన్వీనర్ నిమ్మల మధు, రావూజా, గౌరి నాగేశ్వరరావు, గొగ్గల ఆదినారాయణ, గోపగాని లక్ష్మి నరసయ్య, వెంకటనర్సమ్మ, గడ్డం వెంకటేశ్వర్లు, సామిని, సంగం అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చిరుతపులి చర్మాన్ని స్వాధీనం చేసుకున్న అటవీ అధికారులు

**- అటవీ అధికారుల అదుపులో**

**తొమ్మిది మంది స్మగ్లింగ్ ముఠా**



*లక్ష్మీదేవిపల్లి, మార్చి 10 - ప్రభాతవార్త:*
అంతర్‌రాష్ట్ర పులి చర్మాల స్మగ్లర్లను కొత్తగూడెం అటవీ అధికారులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి చిరుతపులి చర్మాన్ని స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన 9 మంది పులి చర్మాలు స్మగ్లింగ్ చేసే ముఠాను అరెస్టు చేసినట్లు కొత్తగూడెం ఎఫ్‌డీవో అప్పయ్య తెలిపారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మొత్తం తొమ్మిది మందిని అరెస్టు చేశామని, వారిలో సారపాకకు చెందిన గవర్రాజు వేణు, ఏపీకి చెందిన కందుకూరి ఫణీంద్ర, పన్నీరు చిరంజీవి, సుద్దపల్లి శ్రీనివాస్, మడావి కోసయ్య, కలుములు ఎర్రయ్య, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మడకం మహేష్, మడకం జితేందర్, పూనెం సింఘాలు ఉన్నారు. మగ చిరుతపులిని ఆరు నెలల క్రితం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో చంపి దాని చర్మాన్ని తీసి దాచిపెట్టారన్నారు. ఉచ్చులో చిక్కిన చిరుతపులిని బరిసెలతో పొడిచారని, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తులు ఈ చర్మాన్ని భద్రపర్చి ఏపీలోని చింతూరు ప్రాంతానికి చెందిన వారికి అప్పగించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లాకు చెందిన ముగ్గురు వ్యక్తులు ఈ చిరుతపులి చర్మాన్ని అమ్మడానికి సిద్దపడ్డారని, తెలంగాణ రాష్ట్రం భద్రాచలానికి చెందిన వ్యక్తుల సహాయంతో కొత్తగూడెం ప్రాంతంలో అమ్ముతుండగా అరెస్టు చేసినట్లు చెప్పారు. ఈ ఆపరేషన్‌లో ఎఫ్ఆర్‌వో సురేష్, వెంకటేశ్వర్లు, మస్తాన్‌రాజు, ఎఫ్‌బీవో లక్ష్మణ్, పిచ్చయ్య, మోహన్, లక్‌పతి, మదన్‌లాల్, సుమన్, సాగర్, మహేష్, సురేష్‌లు పాల్గొన్నారు.




## పీవీకేకేలో కంటిన్యూయస్ మైనర్ సెక్షన్ నుంచి సేఫ్టీ పూజలు

*కొత్తగూడెం, మార్చి 10 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5 గని నుంచి కంటిన్యూయస్ మైనర్ సెక్షన్ నుంచి సేఫ్టీ పూజా కార్యక్రమాన్ని పీవీకే 5 మైన్‌లో వెలిసిన కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సేఫ్టీ పూజ కార్యక్రమం గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, సీఎం సెక్షన్ ఇంచార్జి అనీల్ సాగర్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం జరిగింది. ఈ పూజా కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పీవీకే 5మైన్‌లో సేఫ్టీతో కూడిన ప్రొడెక్షన్ రావాలని, ఏ ఒక్క కార్మికుడికి ఎలాంటి, ప్రమాదం జరగకూడదని ఈ సేఫ్టీ పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూసన వీరభద్రం, చిలక రాజయ్య, సక్రు, గట్టు శ్రీనివాస్, సాంబయ్య, వినోదరావు, గురిజాల శ్రీనివాస్, రాంమోహన్‌రావు, మధు, రాజేష్, హోంప్రకాష్, బాబాహుస్సేన్, మన్మధరావు, సీతారాములు, రమణయ్య, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

*కొత్తగూడెం టౌన్, మార్చి 10 - ప్రభాతవార్త:*



దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో నిర్వహించారు. బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. కుల, మత బేధాలకు అతీతంగా ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని నమ్మిన సావిత్రిబాయి పూలే భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణెలో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం ఉద్యమకారిణి అని కొనియాడారు. బాలికల పాఠశాలను మొట్టమొదటిగా ప్రారంభించారన్నారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పీడిత ప్రజలు ముఖనయంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం ఉద్యమకారిణి అన్నారు. ఈ కార్యక్రమంలో వంగా రవిశంకర్, శనిగరపు నిరంజన్‌కుమార్, గుడివాడ రాజేందర్, తాటిపాముల హరికృష్ణ, సందేల సందీప్, గోవింద్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

*లక్ష్మీదేవిపల్లి, మార్చి 10 - ప్రభాతవార్త:*



ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో మహిళా దినోత్సవాన్ని జరిపారు. మహిళలకు కుర్చీలాట, కబడ్డీ తదితర ఆటలను నిర్వహించి వారికి బహుమతులను అందజేశారు. అనంతరం వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను సన్మానించారు. అనంతరం గ్రామస్తులందరూ కలిసి ఎంపీటీసీని సత్కరించారు. ఐసీడీఎస్ సీడీపీవో కనకదుర్గ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమణ, ఏఎన్ఎం శాంతిప్రియ, గ్రామదీపిక జంగం విజయ, ధనలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ల యూనియన్ లీడర్ మారబోయిన పద్మ, టీచర్లు పుష్ప, అంజలి, చిన్నాదేవి, విజయలక్ష్మి, పద్మ, ఆయాలు మణి, పద్మ, మల్లమ్మ, రాంబాయి, ఆశాలు పాల్గొన్నారు.

# మెరుగైన సమాజ నిర్మాణానికి నిత్యం 'వార్తా' అక్షర సమరం

**- మానసిక ఉల్లాసాన్ని పంచేందుకు క్రికెట్ మెగా టోర్నమెంట్**

**- సహృద్భావ వాతావరణంలో స్నేహపూరిత క్రీడలు**

**- వార్తా పత్రిక ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్**

**- ప్రారంభించిన జిల్లా జడ్జి చంద్రశేఖరప్రసాద్, సింగరేణి డైరెక్టర్ పా బలరాం**

**- హాజరైన వార్తా ఆర్ఎం జేవీ రత్నం, చీఫ్ బ్యూరో వెంకటనర్సయ్య**



జో వీ












*కొత్తగూడెం, మార్చి 10 - ప్రభాతవార్త:*

మెరుగైన సమాజ నిర్మాణానికి నిత్యం అక్షర సమరం సాగిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్న వార్తా దిన పత్రిక సామాజిక బాధ్యతగా మానసిక ఉల్లాసాన్ని పంచేందుకు క్రికెట్ మెగా టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయని జిల్లా జడ్జి పసుపులేటి చంద్రశేఖరప్రసాద్ అన్నారు. వార్తా తెలుగు దినపత్రిక 27వ వార్షికోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బి.శంకర్ ఆధ్వర్యంలో స్థానిక ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో ఏర్పాటు చేశారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీలకు మొత్తం 8 శాఖల నుంచి 8 టీములు మూడు రోజులు తలపడనున్నాయని, కలెక్టరేట్, జ్యుడీషియల్, పోలీస్, డాక్టర్, డీఎఫ్‌వో, డీఈవో, సింగరేణి, ప్రెస్ టీమ్‌లు పాల్గొంటున్నాయని శంకర్ చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా జిల్లా జడ్జి చంద్రశేఖర ప్రసాద్, సింగరేణి డైరెక్టర్ (పా) బలరాంలు పాల్గొని టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. జడ్జితో పాటు సింగరేణి డైరెక్టర్ తొలి బ్యాటింగ్ చేశారు. డైరెక్టర్ బలరాం బ్యాటింగ్ చేయగా వార్తా ఆర్ఎం జోగు వెంకటరత్నం బౌలింగ్ చేశారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ సభలో వారు మాట్లాడుతూ... వారధిగా వార్తా పత్రిక

ం ˊ త ˊ ౖ ం మాట్లాడుతూ... అన్ని శాఖల వ ు ద . ˊ య స్నేహపూర్వకర, స హృ ద్భా వం

నిలుస్తూ ప్రభుత్వ శాఖల మధ్య మరింత స్నేహ పూర్వక, సహృద్భావ వాతావరణం నెలకొల్పేందుకు ఈ క్రికెట్ టోర్నమెంట్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. క్రీడలతో ఐకమత్యం పెరుగుతుందని, ఆటలు ఆత్మవిశ్వాసంతో పాటు ఏకాగ్రతను పెంపొందిస్తాయని, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంచుతాయని, ఐకమత్యానికి క్రీడలు అవసరం అని అన్నారు. వార్తా దినపత్రిక రీజినల్ మేనేజర్

పెంపొందించేందుకు వార్తా పత్రిక క్రికెట్ పోటీలు నిర్వహించడం

చాలా సంతోషంగా ఉందని అన్నారు. పత్రి క సమాజానికి, అధికారులకు మధ్య వారది అని, దీంతో పాటు క్రీడా పోటీ లు నిర్వహించడం ఇదే తొలిసారి అని అన్నారు. ఆటలతో సంపూర్ణ ఆరోగ్యం, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పని ఒత్తిడిలో శారీరక వ్యాయామం తగ్గి మానసిక ఒత్తిడి విపరీతంగా పెరిగి అనేక దీర్ఘకాలిక రుగ్మతలకు గురవుతున్నామన్నారు. ఆటలతో ఆయువు పెరుగుతుందని, ఆరోగ్యవంతమైన సమాజానికి ఆటలు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్తా చీఫ్ బ్యూరో వెంకటనర్సయ్య, జిల్లా అదనపు జడ్జి రామారావు, సింగరేణి జీఎం పర్సనల్ బసవయ్య, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్, పాల్వంచ పట్టణ ఎస్సై నరేష్, లక్ష్మీదేవిపల్లి ప్రవీణ్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్‌కుమార్, టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు, మీడియా మిత్రులు మోటమర్రి రామకృష్ణ, లోగాని శ్రీనివాస్, దిశ సతీష్, హరికుమార్, జునుమాల రమేష్, వెలుగు రాజేందర్, డీవీ, లక్ష్మణ్, ప్రభాకర్‌రెడ్డి, ఈనాడు కుమార్, ఈశ్వర్, రాగళ్ల ప్రవీణ్ కుమార్, పండుగ రేశ్వంత్, గుణసురేష్, శేఖర్, ప్రతాప్, రమేష్, భాస్కర్, దశరత్, నవీన్, హరి, రమేష్, ఖలీల్, రాందాస్, ఈశ్వర్, అరుణ్, ప్రశాంత్, రాము, కునుకు వెంకటేశ్వర్లు, నర్సింహారావు, జంపన్న, సుధాకర్, కిరణ్, వార్తా జిల్లాస్టాఫ్ రిపోర్టర్ బి.శంకర్, క్రాంతికుమార్, రాము, డేవీడ్ జాన్సన్, శ్రీకాంత్, రాంకిషోర్, ఆనంద్, సంపత్, వాసు, శివ, జీఎస్ఆర్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోడు రైతుల కళ సహకారం చేసిన సీఎం కేసీఆర్

**-పోడుభూమి పట్టాలకు కృషి చేసిన ప్రభుత్వ విఫ్ రేగాకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**-ఎంపీపీ గుమ్మడి గాంధీ**

<u>పినపాక ప్రభాతవార్త:</u>

ఎన్నో ఏళ్ల తరబడి పోడు కొట్టుకుని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గిరిజనులకు సీఎం కేసీఆర్ పోడు పట్టాలు మంజూరు చేయడం పట్ల ఎంపీపీ గుమ్మడి గాంధీ హర్షం వ్యక్తం చేశారు. ఏడూళ్ళ బయ్యారం ఎక్స్‌రోడ్‌లో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ గుమ్మడి గాంధీ అధ్యక్షతన గిరిజన ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ఎన్నో ఎండ్ల నుంచి పోడ్డు కొట్టుకొని భూమి సాగు చేసుకుంటూ పట్టాల కోసం ఎదురుచూస్తున్న పోడు రైతులకు 2018 ఎన్నికల హామీలో సీఎం కేసీఆర్ పోడు పట్టాలు అందజేస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా పోడు సమస్య ఉన్న ప్రాంతాలలో స్థానిక అధికారులతో, ప్రజాప్రతినిధులతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి గ్రామసభల తీర్మానంలో రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల ఎకరాలకు సంబంధించి 1,55,393 అర్హులైన పోడు రైతులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఎంపిక చేసిన పోడురైతులకు ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టాలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుమారు 85వేల ఎకరాల సంబంధించిన పోడు రైతులకు పట్టాలు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. పోడుభూమి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ విఫన రేగా కాంతారావు ప్రత్యేక కృషి చేశారని అన్నారు.



అదేవిధంగా ఉండటానికి ఇండ్లు కూడా లేని పేద ప్రజలకు సొంత ఇంటి కల నెరవేర్చడం కోసం ఇప్పటికే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించి అందజేయడం జరుగుతుందని అన్నారు. నూతనంగా తీసుకువచ్చిన గృహలక్ష్మి పథకంలో సొంత జాగా ఉండి ఇల్లు లేని పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 118 నియోజకవర్గలలో ఒక్కో నియోజకవర్గనికి 3వేలు ఇండ్లు చొప్పున ఒక్కొక్క ఇంటికి రూ.3లక్షలు లబ్ధిదారులకు ఉచితంగా అందజేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ఉంచుతూన్నారని ఆయన అన్నారు. పోడు రైతులకు హక్కు పత్రాల మంజూరుకు ఎంతో కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారావుకు, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు గిరిజన ప్రజాప్రతినిధుల తరపున, తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ గిరిజన సమాజం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాయం శేఖర్, సర్పంచ్‌లు గోగ్గాల నాగేశ్వరరావు, కోర్స కృష్ణంరాజు, సునీల్, సోంబోయిన సుధాకర్, మండల ఆదివాసీ జేఏసీ అధ్యక్షుడు తోలెం శ్రీను, గొంది నాగభూషణం, ఇర్ప సాంబ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య సంపద పథకాలను సద్వినియోగం చేసుకోండి

**- కలెక్టర్ వి.పి. గౌతమ్**



ఖమ్మం, మార్చి 10 (ప్రభాతవార్త): జిల్లాలో మత్స్య సంపద పెంపుకై ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఐడీఓసీలోని సమావేశ మందిరంలో అధికారులు, ఆక్వా రైతులతో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన, ఆక్వా కల్చర్ జిల్లాస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నీలి విప్లవం, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన,రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, సమీకృత మత్స్య అభివృద్ధి పథకాల ద్వారా మత్స్యకారుల అధికారుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పథకాల క్రింద చేపల చెరువు నిర్మాణం, చేపల సీడ్ హాచరీలు, చేపల సీడ్ రియరింగ్ యూనిట్ల నిర్మాణం, చేపల కల్చర్‌కు ఇన్‌పుడ్ కాస్ట్‌లకు ఎస్సీ, ఎస్టీలకు 60 శాతం, ఇతరులకు 40 శాతం సబ్సిడీ అందజేస్తున్నామని అన్నారు. అదేవిధంగా జిల్లాలో నీలి విప్లవం క్రింద చేపల సీడ్ రియరింగ్ యూనిట్లకు 32 దరఖాస్తులు, చేపల సీడ్ హాచరికి ఒకటి, ఆర్ఏఎస్‌కి ఒక దరఖాస్తు వచ్చాయన్నారు. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన క్రింద చేప సీడ్ రియరింగ్ యూనిట్ల కొరకు 6 దరఖాస్తులు, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన క్రింద కొత్త చేపల చెరువుల నిర్మాణానికి 11, ఆర్ఏఎస్ కి 3, బయోఫ్లోక్‌కి 2 దరఖాస్తులు అందినట్లు ఆయన అన్నారు. దరఖాస్తు దారులు వారి పేరుపై భూమికి క్లియర్ టైటిల్ కలిగి ఉండాలని, లీజుదారుడైతే కనీసం 5 సంవత్సరాల కాలపరిమితి లీజు కలిగి ఉండాలని ఆయన తెలిపారు. ఆక్వా రైతులకు పథకాలపై అవగాహన కల్పించాలని, వచ్చిన దరఖాస్తుల క్షేత్ర పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి త్వరితగతిన గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్య అధికారి ఆంజనేయస్వామి, జెడ్పీ సీఈవో అప్పారావు, డీఆర్డీవో విద్యాచందన, జిలాన వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల, జిల్లా నీటిపారుదల అధికారి వెంకట్రామ్, మత్స్య వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులు, ఆక్వా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో పొంగులేటి విస్తృత పర్యటన



ఖమ్మం, మార్చి 10 (ప్రభాతవార్త): ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఖమ్మం నియోజకవర్గంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం నగరంలోని విజయ నగర్ కాలనీ, ముస్తఫా నగర్, ఎస్ఆర్ కన్వెన్షన్, రఘునాథపాలెం మండలం వి.వి. పాలెంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను అందించారు. అదేవిధంగా పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాలను అందజేశారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మలీదు జగన్, కొప్పుల చంద్రశేఖర్, దుంపల రవి, చల్లా రామకృష్ణారెడ్డి, తోట ప్రసాద్, అల్లీపురం నాగేశ్వరరావు, మొగిలిచర్ల సైదులు, యువనేత గోపి, పిచ్చయ్య, నర్సింహారావు, నాగరాజు, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# ఆకస్మిక గుండెపోటు వ్యక్తులకు సీపీఆర్‌తో ప్రాణదానం చెద్దాం

**సీపీఆర్ గురించి శాస్త్రీయ అవగాహన అందరికీ అవసరం**

**ఆర్టీసీ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా॥ ఎవి గిరిసింహారావు**



ఖమ్మం కార్పొరేషన్, మార్చి 10, (ప్రభాతవార్త): ఆకస్మిక గుండపోటుకు గురై వయస్సుతో సంబంధం లేకుండా ప్రాణాలు విడుస్తున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతున్నదని, అయితే గుండెపోటు వచ్చిన వ్యక్తులను గమనించినప్పుడు కార్డియో పల్మనరీ రీససిటేషన్ (సీపీఆర్) చేయడం ద్వారా ఆకస్మాత్తుగా ఆగిపోయిన గుండెకు రక్తనాళాల ద్వారా రక్త ప్రసరణ అందించడం మూలంగా ప్రాణాపాయం నుంచి వారిని కాపాడే అవకాశం ఉంటుందని ఆర్టీసీ ఖమ్మం రీజియన్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా॥ ఏవీ గిరిసింహారావు శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుండెపోటు (హార్ట్‌ఎటాక్ లేదా కార్డియాక్ అరెస్ట్) ఆకస్మాత్తుగా గుండె స్పందన ఆగిపోయి, అచేతనంగా స్పృహకోల్పోయి, అపస్మారక స్థితిలో పడిపోవడం కేసులు పెద్ద వయస్సు వారిలోనే కాదు. మధ్య వయస్సు యుక్త వయస్సులో కూడా పెరిగిపోతున్నాయి. దానికి ముఖ్య కారణాలు పెరుగుతున్న మానసిక ఒత్తిడి, అధిక బరువు, శారీరక శ్రమలేకపోవడం నియంత్రణలో లేని మధుమేహం (షుగర్), బ్లడ్ పెషర్ (బీపీ) కొలెస్ట్రాల్, పొగాకు వస్తువులు, దూమపానం, మద్యపానం, నగరీకరణ వీటివలన కరొనరీ ఆర్టరీ డీసీజ్ వంటి వ్యాధుల పాలౌతున్నారని, అంటే గుండెకు రక్తాన్ని సరఫరా చేసి రక్తనాళాలు చెడు కొలెస్ట్రాల్ వల్ల పూడుకుపోవడమని, ఇలా ఆకస్మాత్తుగా గుండె కొట్టుకోవడం ఆగిన పేషంట్స్‌ని గమనించినప్పుడు వెంటనే ఉద్యక్తులమై సీపీఆర్ అనే ప్రక్రియని నిర్వర్తించినట్లైతే గుండె మళ్ళీ స్పందించే అవకాశాలు 3రెట్లు ఎక్కువగా ఉంటాయని ఆర్టీసీ వైద్యాధికారి తెలిపారు. సీపీఆర్ (హృదయ పున: చేతన ప్రక్రియ) ని ఆర్టీసీ ఉద్యోగులు, ప్రయాణీకులు, హెల్త్ వాలంటీర్స్, ఔత్సాహికులు అందరూ శాస్త్రీయంగా నేర్చుకోవాలన్నారు. సీపీఆర్ పై అవగాహన మూలంగా హార్ట్ ఎటాక్‌కి గురైన వ్యక్తులకు, పేషెంట్స్‌కు ప్రాణబిక్ష పెట్టవచ్చని ఆయన తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం ఖమ్మం నూతన బస్టాండ్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ ఖమ్మం రీజియన్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా॥ ఏవి గిరిసింహారావు పాల్గొన్నారు. సీపీఆర్ ఏలా చేయాలనే అంశంపై కృత్రిమ శరీరం మీద సీపీఆర్ చేసి ప్రయోగాత్మకంగా ఆయన వివరించారు. త్వరలో అన్ని డిపోలలో వివిధ వయస్సుల వారికి సీపీఆర్ చేసే పద్ధతులను ప్రదర్శన ద్వారా నిర్వహించి ఆర్టీసీ ఉద్యోగులకు శాస్త్రీయ శిక్షణ అందిస్తామని ఆయన తెలిపారు.




## తహశీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ ధర్నా

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 10 (ప్రభాతవార్త):




రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కిసాన్ భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్లారావు గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్ర ప్రదీప్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలన ఏర్పడిన నాటి నుంచి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్రంలో రైతుల రోజురోజుకీ ఆత్మహత్యలు ఎక్కువ అవుతున్నాయని ఇది చాలా బాధాకరమన్నారు. కేసీఆర్ ఎన్నికలలో భాగంగా ఇచ్చిన హామీల్లో లక్ష రూపాయల రుణమాఫీ అమలు చేయాలని, ఫసల్ భీమా యోజన, ధరణి పోర్టల్లో లోపాలను ప్రక్షాళన చేసి రైతులకు ఉపయోగపడే విధంగా చేయాలన్నారు. అదేవిధంగా రైతులకు 24 గంటల కరెంట్, ఉచిత ఎరువులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించుండా బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందని తెలిపారు. జిల్లాలో రైతులు ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు వారికి బేడీలు వేసి అరెస్ట్ చేసి జైలుకు పంపించడం బాధాకరమని అని, రైతు వ్యతిరేక ప్రభుత్వం పోవాలంటే రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గెంటెల విద్యాసాగర్, దొడ్డపనేని అప్పారావు, వీరల్లి లక్ష్మయ్య, అల్లిక అంజయ్య, అనంతు ఉపేందర్‌రెడ్డి, వెంకట్, భద్రం, వీరస్వామి, రాజేష్, సుధాకర్, చంద్రశేఖర్, కోటయ్య, వీరభద్రం, శ్యామ్, నాగరాజు, రమేష్, మృత్యుంజయ రావు, శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఖమ్మంలో ధార్మిక బహిరంగ సభ

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 10 (ప్రభాతవార్త): మదర్సా ఇస్లామియా దారుల్ ఉలూమ్ కాల్వొడ్డు 23వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మోతీ మసీదు ప్రాంగణంలో దివ్య ఖురాన్ బోధనల విశిష్టత అంశంపై శనివారం సాయంత్రం పెద్దఎత్తున్న ధార్మిక బహిరంగ సభను నిర్వహించనున్నట్లు మదర్సా వైస్ చైర్మన్ హాఫిజ్ మహమ్మద్ జవ్వాద్ అహ్మద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మదర్సా ఇస్లామియా ఇందాదుల్ ఉలూమ్ నిర్వాహకులు మౌలానా హాఫిజ్ మహమ్మద్ జలాలుద్దీన్ ఖాసీం అధ్యక్షతన జరిగే సభకు విశిష్ట అతిథులుగా ప్రొఫెసర్ హదీస్, మౌలానా అహ్మద్ ఉబైదుర్ రెహ్మాన్, అతర్ ఖాస్మీ, ఆలిండియా ప్రెసిడెంట్ సఫా బైతుల్ మాల్ మౌలానా మహమ్మద్ గయాస్ అహ్మద్ రషీద్‌లు హాజరవుతారని పేర్కొన్నారు. దారుల్ ఉలూమ్ మదర్సా కరస్పాండెంట్ మౌలానా సయీద్ అహ్మద్ ఖాస్మీ పర్యవేక్షణలో ఈ ధార్మిక సభ జరుగుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ ధార్మిక సభకు హాజరై ఖురాన్ బోధనల విశిష్టతను తెలుసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## ఖమ్మం రూరల్‌లో పొంగులేటి పర్యటన

ఖమ్మం రూరల్, మార్చి 10 (ప్రభాతవార్త): ఖమ్మం మాజీ పార్లమెంట్ సభయులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం రూరల్ మండలంలో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా వరంగల్ క్రాస్‌రోడ్ మారుతి నగర్ కాలనీకి చెందిన చిదుముల అనంతరెడ్డి కుమారుని వివాహం జరుగుగా నూతన దంపతులను ఆశీర్వదించి పట్టువస్త్రాలను అందజేశారు. పర్యటనలో పొంగులేటి వెంట కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్ మలీదు జగన్, అజ్మీరా అశోక్ నాయక్, సుదగాని ఉపేందర్, తిప్పిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, గునగంటి రమేష్, ప్రవీణ్, వెంపటి రవి, యువనేత గోపి, చల్లగుండ్ల సురేష్, జానపాషా తదితరులు ఉన్నారు.




## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 10:*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మణుగూరు మున్సిపాలిటీనికి చెందిన ఏ.వెంకటేశ్వర్లు, టి.సతీష్‌లకు శుక్రవారం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన నగదు చెక్కులను మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు చేతులమీదుగా అందజేశారు. ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, వేముల లక్ష్మయ్య, పద్దం శ్రీను, జావిద్‌పాష, రమణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీటీపీఎస్‌లో క్రీడాకోర్టులను ప్రారంభించిన సీఈ బిచ్చన్న

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 10:*



భద్రాద్రి థర్మల్ పవర్‌స్టేషన్(బీటీపీఎస్) నందు తాత్కాలిక క్రికెట్ నెట్స్, వాలీబాల్, టెన్నీకాయిట్ కోర్టులను చీఫ్ ఇంజనీర్ బి.బిచ్చన్న శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అతిత్వరలోనే నిర్మితమయ్యే కొత్త క్వార్టర్ల ప్రాంగణంలో అన్ని హంగులతో కూడిన క్రీడా కోర్టులను నిర్మిస్తామన్నారు. జెన్కో క్రీడాకారులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అందులో భాగంగానే తాత్కాలిక కోర్టులను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఎస్ఈ బి.పార్వతి, ఈఈ రమేష్, డీఈ జేజె.నాయన్, ఏఈలు కృష్ణమోహన్, శరత్‌చంద్ర, స్పోర్ట్స్ సెక్రెటరీ నర్సింహారావు, గోపీ, అనిల్, ప్రేమ్, ప్రవీణ్, సంపత్, రాము, వెంకట్, రైసాబ్, వీరమణి, ధనలక్ష్మి, నవీన్, తిరుపతి, రమేష్ పాల్గొన్నారు.

## అమ్మ సావిత్రిబాయిపూలే వర్ధంతి

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 10:*

మణుగూరు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేయనున్న బీఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఆపార్టీ ఆధ్వర్యంలో అమ్మ సావిత్రిబాయిపూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జి నల్లగట్ల రఘు, పాకా వెంకటేశ్వర్లు, పీకా మల్లేష్, ఇసంపల్లి శివ, కొమరం సైదులు, మడకం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలి

**- మణుగూరు జడ్పీటీసీ**

**పోశం నర్సింహారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 10:*



బీజేపీ ప్రభుత్వ దుర్మార్గమైన పాలనను, అనుసరిస్తున్న విధానాలను తిప్పికొట్టాలని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మోడీ, ఈడీ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. బీజేపీ పాలనపై ఎదిరించి మాట్లాడిన ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులపై ఈడీ, సీబీఐ, ఐటీల నోటీసులను పంపి వేదింపులకు గురిచేస్తుందన్నారు. మోడీ విధానాలను తిప్పికొట్టేందుకు కేసీఆర్ నాయకత్వంలో అందరం ముందుండాలన్నారు. బీజేపీ ప్రభుత్వ కుటిల, నీచ పోకడలను యావత్ భారత ప్రజలు గమనిస్తున్నారన్నారు. మహిళా బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఈడీ నోటీసులు ఇచ్చి గొంతునొక్కాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యంబాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, తాళ్లపల్లి యాదిగిరిగౌడ్, జావిద్‌పాష, ముద్దంగుల కృష్ణ, అడపా వెంకటేశ్వర్లు, మడి వీరన్న, వేముల లక్ష్మయ్య, బత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టుకు ధరఖాస్తుల ఆహ్వానం

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 10:*

మణుగూరు ప్రభుత్వ డిగ్రీకళాశాల నందు ఖాళీగా ఉన్న ఇంగ్లీష్ గెస్ట్ అధ్యాపక పోస్టుకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకనటలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 13వ తేదీ సాయంత్రం 5గంటలవరకు ధరఖాస్తు చేసుకోవాలని ప్రకనటలో పేర్కొన్నారు. ఈ నెల 14న ఉదయం 10గంటలకు కళాశాల ఆవరణలో ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని, పీహెచ్‌డీ, ఎన్ఈటీ, ఎస్ఈటీ కల్గి ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ముసలమ్మ తల్లిని దర్శించుకున్న పాయం

*కరకగూడెం,ప్రభాతవార్త:*

కరకగూడెం మండలం చొప్పాల గ్రామంలో కొలువుదీరిన,శ్రీ ముసలమ్మ తల్లిని మాజీ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త తోలెం చినముత్తయ్య,ఆలయ పూజారి తాటి లక్ష్మి,యర్ర సురేష్.జలగం కృష్ణ,గ్రామపెద్దలు తధితరులు పాల్గొన్నారు.



## ఓటమి భయంతోనే ఈడీ దాడులు

**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల సోమయ్య**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



బీజేపీకి ఓటమి భయం పట్టుకుందని..ఏంచేయాలో తెలియక తమ పార్టీ నేతలపై ఈడీ,సీబీఐ దాడులు చేయిస్తోందని కరకగూడెం బీఆర్ఎస్ మండల అద్యక్షులు రావుల సోమయ్య ఆరోపించారు.శుక్రవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.బీజేపీకి ఓటమి భయం పట్టుకుందని.ఏంచేయాలో తెలియక తమ పార్టీ నేతలపై ఈడీ,సీబీఐ దాడులు చేయిస్తోందని వాటికి తాము భయపడేది లేదని,న్యాయానికి అవినీతికి వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతామని అన్నారు.దేశ వ్యాప్తంగా నేతలు పెద్దఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారని రోజురోజుకు బీఆర్ఎస్ బలపడుతోందని దాన్ని తట్టుకో లేకనే ఈడీ దాడులకు తెగ బడుతుందని ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. ఎంపీపీ రేగా కాళిక,బుడగం రాము, కొమరం రాంబాబు,కొంపెల్లి పెద్ద రామలింగం,రేగా సత్యనారాయణ, రావుల కనకయ్య, రంజిత్‌కుమార్.తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి అద్భుత పథకం

**- మణుగూరు మండల**

**బీఆర్ఎస్‌పార్టీ ప్రజాప్రతినిధులు,**

**నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 10:*



రాష్ట్రమంత్రివర్గం కాబినెట్ సమావేశంలో అత్యంత కీలకమైన నిర్ణయాలు తీసుకొని అద్భుతమైన గృహలక్ష్మి పథకం అమలుకు అమోదం తెలిపిందని మణుగూరు మండల బీఆర్ఎస్‌పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు అన్నారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం బీఆర్ఎస్‌పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్‌పార్టీ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వంకుట్ల చంద్రశేఖర్‌రావు ఎన్నికల్లో ఇచిన హామీలను అమలుచేసేందుకు నిర్ణయం తీసుకొని అన్నివర్గాలకు మేలు జరిగేలా ప్రజాసంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా ప్రతి నియోజకవర్గానికి మొదటివిడతగా 3వేల ఇండ్లకు సొంత స్థలం ఉన్న వారికి రూ.3లక్షల నగదును ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోవడం సంతోషమన్నారు. ప్రతి నియోజకవర్గానికి 11వందల కుటుంబాలకు దళితబంధు, రాష్ట్రంలో పోడు భూములకు పట్టాలు, మహిళలకు వడ్డీలేని రుణాలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకొని అమలుకు చర్యలు చేపట్టడం ఎంతో అభినందనాయమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్నిహామీలను సీఎం కేసీఆర్ అమలుచేస్తున్నారన్నారు. ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యంబాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, తాళ్లపల్లి యాదిగిరిగౌడ్, జావిద్‌పాష, ముద్దంగుల కృష్ణ, అడపా వెంకటేశ్వర్లు, మడి వీరన్న, వేముల లక్ష్మయ్య, బత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహాసభలను జయప్రదం చేయండి




టేకులపల్లి, ప్రభాతవార్త:
భారత కార్మిక సంఘాల సమైక్య ఇఫ్టు జిల్లా ఏడవ మహాసభలను జయప్రదం చేయాలని కోయగూడెం ఓసిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి ఇఫ్టు ఏరియా ప్రధాన కార్యదర్శి రాయండ్ల కోటిలింగం కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా కోయగూడెం ఓసిలో కమిటీ ఉపాధ్యక్షులు పాయం గోపాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 12న పాల్వంచలో జరిగే ఇఫ్టు 7వ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. నరేంద్ర మోడీ తీసుకువచ్చిన నూతన చట్టాలను కేసిఆర్ మద్దతు తెలియాజేశారని, పైకి మాత్రం శత్రువుల నటిస్తున్నారని అన్నారు. నూతన కార్మిక చట్ట స వరణల పేరుతో అనేక మంది ఉద్యోగులను తొలగిస్తున్నారని ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారన్నారు. కార్మికులు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని వారి సమస్యలపై మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యక్రమం తీసుకుంటామని అందుకోసం కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మేకల వినోద్‌కుమార్, ఏరియా నాయకులు పాయం రాజు, చింత అనిల్, పగడయ్య, బి. శంకర్, దేగటి లాలయ్య, పోట్టయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొనారు.

## నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించాలి

టేకులపల్లి,ప్రభాతవార్త:
నెల మొదటి తేదిన ఉపాధ్యాయుల వేతనాలు చెల్లించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు భూక్య కిషోర్‌సింగ్,ప్రధాన కార్యదర్శులు నంది కృష్ణలు శుక్రవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి నెలా మొదటి తేదిన వేతనాలు చెల్లించాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికి రోజుకు కొన్ని జిల్లాల చొప్పున వాయిదాల పద్ధతిలో వేతనాలు చెల్లించడమేమిటని ధనిక రాష్ట్రంలో ఉద్యోగులను, ఈ దరిద్రం ఏమిటని వారు ప్రభుత్వంను ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల, పెన్షనర్లు సకాలంలో వేతనాలు, పెన్షన్లు, ఇతర ఏరియల్ బిల్లులు అందక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆలోచన ధోరణిని మార్చుకొని ఉద్యోగ ఉపాధ్యాయుల ఈ కుబేర్‌లో ఉన్న పెండింగ్ బిల్లులన్నింటిని చెల్లించాలని డిమాండ్ చేశారు.

## సంభాని ఆధ్వర్యంలో హాథ్ సే హాథ్ జోడో యాత్ర



పెనుబల్లి, మార్చి 10, ప్రభాతవార్త
ఏఐసిసి సభ్యులు, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి హాథ్ సే హాథ్ జోడో యాత్ర కార్యక్రమం పెనుబల్లి మండలంలో జోరుగా కొనసాగుతోంది. శుక్రవారం మండల పరిధిలోని టేకులపల్లి, వియం. బంజర్ గ్రామ ప్రజలతో చేయి చేయి కలుపుతూ, ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, ప్రజలందరితో మమేకమై కాంగ్రెస్ వాదాన్ని వినిపిస్తూ, రాహుల్‌గాంధి సందేశ పత్రాన్ని అందిస్తూ యాత్రను కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్‌రెడ్డి, స్టేట్ ఎస్సీ డిపిటి కన్వీనర్ కొండూరు కిరణ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెలికాని రాజబాబు, మండల ఉపాధ్యక్షుడు వడ్డ మూడి కృష్ణయ్య, గోగినేని రమేష్, మేకతొట్టి కాంతయ్య, వెంకటేశ్వరరావు, శ్రీను, ప్రసాద్, నర్సింహారావు, గీతయ్య, ప్రసాద్, దేవేందర్, బల్లి కాసులు, బొర్రా రవి, కృష్ణ, చాందిని, భద్రయ్య, పాల్గొన్నారు.

## జీతాలు చెల్లింపులో సర్కార్ నిర్లక్ష్యం తగదు

కామేపల్లి, మార్చి 10, ప్రభాతవార్త :
ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల జీతాలు చెల్లించడంలో నిర్లక్ష్య వైఖరి విడనాడాలని పీఆర్టీయు మండల అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, పి రాములు శుక్రవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం జీతాలు చెల్లింపులో తీవ్రమైన జాప్యం చేస్తుందని నెల మొదటి తేదీన రావాల్సిన జీతం ఈ నెల 15వ తేదీ వరకు రాకపోవడం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బ్యాంకు కిస్తీలు వాయిదా దాటిపోవడంతో అదనపు రుసుము చెల్లించవలసి వస్తుందన్నారు.

## కూరగాయల మార్కెట్ దగ్గర అల్పాహారం



వైరా, మార్చి10,ప్రభాతవార్త:
వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 38వ రోజు నిత్య ఉచిత అల్పాహారం కార్యక్రమం 5వ వార్డులోని మున్సిపాలిటీ కారాల్యలయం ప్రక్కన ఉన్న కూరగాయల మార్కెట్ దగ్గర 200 మందికి అల్పాహారం అందించారు. లయన్ నంబూరి రామారావు తమ్ముడు నంబూరి నాగేశ్వరరావు జ్ఞాపకార్థం అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత మాట్లాడుతూ 38 రోజులుగా వైరాలో మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీల నందు గ్రామాల్లో 9వేల మందికి పైగా నిత్య ఉచిత అల్పాహారం అందించామని వారు తెలిపారు. 60 రోజులపాటు కార్యక్రమం చేపడతామని తెలిపారు. ధాతలు ముందుకు వచ్చి అల్పాహార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు అబ్బూరి రమేష్, యనమద్ది శ్రీనివాసరావు, వై.బుచ్చిరామారావు, ఆదూని సురేష్, రాయల నారాయణరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, ఉడత శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కమీషనర్ అనితను సన్మానించిన మెప్మా సిబ్బంది



వైరా, మార్చి10,ప్రభాతవార్త:
అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్స వాల్లో భాగంగా శుక్రవారం వైరా మున్సిపాలిటీ కార్యాలయం నందు మున్సిపాల్ కమీషనర్ అనితను మెప్మా సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపాల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ అనిత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో దూఱుకుపోతూ ముందుకు పోతున్నారని అన్నారు. ప్రతిఒక్కరూ ఉన్నత స్థానాల్లో ఉండి ఆర్థికంగా నిలబడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ గౌతమ్



వైరా, మార్చి10,ప్రభాతవార్త:
వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి 10వ వార్డులో కంటి వెలుగు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గౌతమ్ పరిశీలించారు. అనంతరం శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్నారు. కౌన్సిలర్ కన్నెగంటి సునీత శిబిరాన్ని ప్రారంభించారు. పరీక్షలు చేయించుకున్న స్థానికులతో కలెక్టర్ గౌతమ్ ముచ్చటించారు. ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని తగిన విధంగా కళ్ళజోళ్ళు తీసుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం శిబిరంలో ఆప్తాలమిక్ కంటి వైద్యనిపుణులు డాక్టర్ పెద్దప్రోలు మాధవి మాట్లాడుతూ 136 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని, 39 మందికి కళ్ళజోళ్ళు అందించామని, 23 మందికి ఆర్డర్ ఇచ్చామని, 16 మందికి కాట్రాక్ట్ ఆపరేషన్‌లకు ప్రభుత్వ ఆసుపత్రికి సిఫార్సు చేశామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మాలతి, జిల్లా కంటి వెలుగు క్వాలిటీ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్‌గౌడ్, డాక్టర్ టి.ఉదయలక్ష్మి, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, శిబిరంలో షేక్ హరిబాబు, డేటా ఎంట్రీ ఆపరేటర్ షేక్ ఇర్షాద్, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్‌లు, వైద్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.




## సీపీఐ సీనియర్ నాయకులు మృతి



టేకులపల్లి, ప్రభాతవార్త:
భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఏఐటియుసి టేకులపల్లి మండల సీనియర్ నాయకులు బండి వీరభద్రం అనారోగ్యంతో శుక్రవారం హైద్రాబాద్‌లో మృతి చెందారు. సీనియర్ నాయకులు మృతి చెందడంతో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, కార్యవర్గ సభ్యులు కె. సారయ్య, చరవాణి ద్వారా సంతాపాన్ని వ్యక్త పరిచారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి బ్రహ్మం, దేవరకొండ శంకర్‌లతో పాటు మండల నాయకులు ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. వీరభద్రం కుటుంబం కమ్యూనిస్టు పార్టీకి అనేక సేవలు అందించారని, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌లో క్రియాశీల బాధ్యతలు చేపట్టారని, యూనియన్‌కు పార్టీకి కట్టుబడి ఉండి, నేటి వరకు సభ్యులుగా కొనసాగారని అన్నారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో గోల్యాతండా సర్పంచ్ బోడ నిరోషా,మంగీలాల్, మండల కార్యదర్శి గుగులోత్ రాంచందర్‌నాయక్, టీజెఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కృష్ణ, మండల కార్యదర్శి ఉడుత ఐలయ్య, గోల్యాతండా వార్డు సభ్యులు గుగులోత్ శ్రీనివాస్, మండల నాయకులు ఐతా శ్రీరాములు, ఎజ్జు భాస్కర్, వీరన్న, లక్ష్మణ్, ఎస్‌ఎఫ్‌ఐడబ్ల్యు మండల కార్యదర్శి గుగులోత్ సోని పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన జెడ్పీ చైర్మన్ కోరం

టేకులపల్లి, ప్రభాతవార్త:



మండలంలో అనారోగ్యంతో మృతి చెందిన పలు కుటుంబాలను జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య శుక్రవారం పరామర్శించి నివాళులర్పించారు. అంజేయ పాలెం కనకదుర్గా ఆలయ పూజారి భూక్య స్వామి, సింగరేణి విశ్రాంత ఉద్యోగి బండి వీరభద్రం, టేకులపల్లి మండల కేంద్రంలోని బానోత్ మోతీల పార్థీవ దేహాన్నికి పూల మాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## రైతుల సమస్యలను పరిష్కరించాలి



టేకులపల్లి, ప్రభాతవార్త:
మండలంలోని ధరణి పోర్టల్ వల్ల కలిగిన రైతుల ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు ధరావత్ బాల ఆధ్వర్యంలో శుక్రవారం తహశీల్దార్‌కు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా రైతులకు లక్ష రూపాయలు ఋణ మాఫీ హామీని వడ్డీతో సహా వెంటనే చెల్లించాలని, రైతులకు నిరాటంకంగా 24గంటల విద్యుత్‌ను సరఫరాను చేయాలని, కేంద్రం తీసుకువచ్చిన ఫసల్ భీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని మెమోరాండం ద్వారా విన్నవించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధరావత్ బాలాజీనాయక్, వి. హతీరాంనాయక్, బదావత్ సురేష్, కార్యదర్శి బానోత్ రవి, తారాచందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

టేకులపల్లి,ప్రభాతవార్త:
మండలంలోని టేకులపల్లి, బోమ్మనపల్లి సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల నేపధ్యంలో శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# గిరిజన బాలికలు ఐఐఐటి సీటు సాధించాలి

## జిల్లాలోనే అమేజాన్ విద్యలో గొల్లగూడెం ప్రథమం

దమ్మపేట రూరల్ ,మార్చి10 ప్రభాతవార్త : ఏప్రియల్ లో జరగబోయే పదవతరగతి వార్షిక పరిక్షలలో గిరిజన బాలికలు ఐఐఐటి సీటు సాధించాలని పాల్వంచ ఏటిడబ్ల్యువో చంద్రమోహన్ ఆకాంక్షించారు. శుక్రవారం మండలంలోని డి.గొల్లగూడెం ఆశ్రమ గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన పదవ తరగతి విద్యార్ధుల వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానొపాధ్యాయులు కె. విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పదవతరగతి పబ్లిక్ పరిక్షలలో 10/10 సాధించాలని కోరారు. ఎవరైతే ఈ మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకువస్తారో వారికి ఏటిడబ్ల్యువో తన స్వంతంగా 5వేల రూపాయల నగదు ప్రోత్సాహన్ని అందిస్తామన్నారు. ఇదే విదంగా తన పరిధిలో ఉన్న అన్ని ఆశ్రమ పాఠశాలల్లో ప్రకటటించామన్నారు. 8.5 జిపిఏ సాధించిన



విద్యార్ధులకు కార్పోరేట్ కళాశాలల్లో ఉచితంగా సీటు దక్కేల కృషి చేస్తామన్నారు. అన్ని సబ్జెక్టులలో విద్యార్ధులు మంచి ప్రతిభను కనబరుస్తున్నారని, క్రీడలలో కూడా మంచి అవార్డులు పొందారని, అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం ఏటిడబ్ల్యువో దంపతులను ఉపాధ్యాయ సిబ్బంది శాలువాతో సత్కరించారు.

జిల్లాలోనే అమేజాన్ విద్యలో గొల్లగూడెం ప్రథమం : గిరిజన విద్యార్ధులలో కంప్యూటర్ సాంకేతిక విద్య పట్ల అవగాహన పెరగాలని, సాఫ్ట్‌వేర్ రంగాలలో భవిష్యత్ తరాలకు ధీటుగా పోటీ ప్రపంచంలో రాణించాలంటే 6 వతరగతి నుండే కంప్యూటర్ విద్యపట్ల అవగాహన కలిగి ఉండాలనే ఆలోచనతో అమేజాన్ ప్రోగ్రాం



ద్వారా ఇఐ సంస్థ అందిస్తున్న కంప్యూటర్ విద్యాకోర్సులో జిల్లా స్థాయిలో డి .గొల్లగూడెం ఆశ్రమ పాఠశాల ప్రధమ స్థానంలో ఉందన్నారు. ఈ సందర్భంగా కంప్యూటర్ విద్యను విద్యార్ధులకు భోదిస్తున్న గంగాధర భావన ను విద్యార్ధులు సత్కరించారు. అనంతరం విద్యార్ధులకు అమేజాన్ వారి సర్టిఫికెట్స్, గోల్డ్‌మెడల్స్ ను తరగతిలో ప్రధమ స్థానం పొందినవారికి ఏటిడబ్ల్యువో చంద్రమోహన్, పాఠశాల ప్రధానొపాధ్యాయురాలు కె. విజయలక్ష్మి, వార్డెన్ నాగమణి, కంప్యూటర్ అధ్యాపకురాలు భావన అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు అరుణ, తిరుపతమ్మ, రజిని, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కెసిఆర్, మెచ్చా చిత్రాలకు పాలాభిషేకం

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: అశ్వారావుపేటకు సెంట్రల్ లైటింగ్ మంజూరి చేసినందుకు ముఖ్య మంత్రి కెసిఆర్ చిత్రానికి, అందుకు కృషి చేసిన ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు చిత్రపటాలకు బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకాలు చేశారు. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి బాణసంచా కాల్చి సంబురాలు చేశారు. ఎంపిపి మాట్లాడుతూ అశ్వారావుపేట ప్రజల చిరకాల కోరికి తీర్చిన ఘనత ఎమ్మెల్యే మెచ్చాకే దక్కుతుందని అన్నారు. సిసి రోడ్ల కోసం ఇప్పటికే రూ.7కోట్లు దాకా మంజూరి చేయించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే మెచ్చా చెప్పేది తక్కువ చేసేది ఎక్కువ అని అన్నారు. మరలా వచ్చే ఎన్నికల్లో మెచ్చాను అత్యధిక మెజార్టీతో మనం గెలిపించుకోవాలన్నారు. అనంతరం భారత దేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి




సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి రవి, యుఎస్ ప్రకాషరావు, కలపాల శ్రీనివాసరావు, మోటూరి మోహన్, వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

# మన ఊరు-మనబడిపై అశ్రద్ద వద్దు

## జిల్లా కలెక్టర్ అనుదీప్

అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త: మన ఊరు మన బడి పనుల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం వీడాలని, వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని ప్రతీ పాఠశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేవిధంగా పనులు చేపట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అదికారులకు సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో మన ఊరు మనబడిలో మొదటి దశలో ఎంపిక కాబడిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, కాంట్రాక్టర్‌లకు, మండల విద్యాశాఖ అధికారులతో, ఎఇ, డిఇలతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో మన ఊరు మన బడి కార్యక్రామల్లో మండలాల వారీగా జరుగుతున్న ప్రగతిని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల




నివేదికలతో పాఠశాల ప్రగతి వివరాలను కనుగొన్నారు. విద్యాశాఖ అధికారులతో పాటు ఈ పనులు పర్యవేక్షించేందుకు కేటాయించిన ఇరిగేషన్‌తో పాటు ఇతర శాఖల అధికారులు కూడా కాంట్రాక్టర్‌లత నిత్యం పనుల వేగవం తానికి కృషిచేయాలని అన్నారు. కేటాయించబడిన నిధులు పుష్కలంగా ఉన్నప్పటికి పనులు వేగవంతం కాకపోవడం పట్ల కొన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్‌లు కూడా తమకు కేటాయించబడిన నిధులను సకాలంలో పూర్తి చేసి విద్యాశాఖ అధికారులకు, పాఠశాలల



ప్రధానోపాధ్యాయులకు సహకరించాలని ఆదేశించారు. నియోజకవర్గ వ్యాప్తంగా మండలంలోని ఐదు పాఠశాలలను పూర్తిచేసి ముందంజలో ఉన్న అశ్వారావుపేట మండల విద్యాశాఖ అధికారిని మరియు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆయన అభినందించారు. అనంతరం కలెక్టర్ ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో డిఇఓ సోమశేఖరశర్మ, ఎంఇఓ పి కృష్ణయ్య, ఇరిగేషన్ డిఇ కృష్ణ, ఎఇ కృష్ణలతో పాటు అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలేకు కాంగ్రెస్ నాయకుల నివాళి

అశ్వారావుపేట రూరల్, మార్చి 10 ప్రభాతవార్త:



భారత దేశ మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతిని కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో శు క్రవారం నిర్వహించారు, ఈ క్రమంలో స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో సావిత్రిబాయి పూలే విగ్రహానికి టిపిసిసి సభ్యురాలు వగ్గెల పూజ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొగళ్ళపు చెన్నకేశవరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆడపిల్ల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళ, చైతన్య మూర్తి సమాజంలో రుగ్మతలు రూపు మాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమ కారిణి సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో బూసి పాండురంగ, బండారు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## 12న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఎంట్రన్స్ టెస్ట్

దమ్మపేట, మార్చి 10 ప్రభాతవార్త: తెలంగాణ గిరిజన గురుకులం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఎం ట్రన్స్ పరీక్ష-2023ను ఈ నెల 12వ తేదీన నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బి జాను నాయక్ ఓ ప్రకటనలో శుక్రవారం తెలిపారు. 12న ఉదయం 10 గంట నుండి మద్యాహ్నాం 1గంట వరకూ ఈ పరీక్ష జరుగుతుందని పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 9గంటల లోపు రిపోర్టు చేయాలన్నారు. అదే విధంగా హాల్‌టికెట్, ఎగ్జామ్ ఫ్యాడ్, బాల్ పాయింట్ పెన్, ఆధార్ కార్డు తప్పని సరిగా తెచ్చుకోవాలని వివరాలకు 9490957275, 9491344324 నెంబర్‌లకు సంప్రదించాలని సూచించారు.




## మండలంలో మానిటరింగ్ టీం పర్యటన
### మన ఊరు-మన బడి పనుల పరిశీలన



దమ్మపేట, మార్చి 10 ప్రభాతవార్త: జిల్లా విద్యాశాఖ నుండి మానిటరింగ్ బృంద సభ్యులు శుక్రవారం మండలంలో పర్యటించారు. ఈ బృందంలో మానటరింగ్ టీం ఎఎంఓ నాగరాజ్ శేఖర్, మన ఊరు మన బడి సెక్టోరియల్ ఆఫీసర్ సురేష్‌లు పర్యటించి మండలంలోని జగ్గారం ఎంపిపి పాఠశాలలో, పాకలగూడెం పాఠశాలలో, బాలరాజుగూడెం పాటశాల, దిబ్బగూడెం పాఠశాలల్లో మన ఊరు మన బడి పనులన తనిఖీ చేశారు. కాగా పనుల నిర్వహణపై వారు సంతృపి ్త వ్యక్తం చేశారు. అనంతరం పట్వారిగూడెం పాఠశాలను సందర్శించి అక్కడ 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారికి పలు సూచనలు అందించారు. దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మద్యాహ్నాభోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కీసరి లక్ష్మి, మండల నోడల్ అధికాఇర జగపతి, కాంప్లెక్స్ హెచ్ఎం మస్తాన్ అలీ, సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తు దారులందరికి ఇళ్ళ పట్టాలు ఇవ్వాలి

దమ్మపేట, మార్చి 10 ప్రభాతవార్త:



జీవో నెంబర్ 58,59 కింద దరఖాస్తు చేసుకున్న పేదలందరికి ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని దరఖాస్తు దారులు పలువురు జిల్లా కలెక్టర్‌ను పత్రికా ముఖంగా కోరారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఆ జీవో కింద 250 మంది దరఖాస్తు చేసుకోగా కనీసం 10శాతం కూడా పట్టాలు గాని డిమాండ్ నోటీస్‌లు గాని రాలేదని అన్నారు. 120 గజాల లోపు ఇల్లు నిర్మించుకున్నవారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పట్టాలు ఇస్తామని చెప్పి నేడు దమ్మపేటలో కేవలం 8మందికి పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు. మిగతా వారి సంగతిఏమిటని బాధితులు ప్రశ్నించారు. డిమాండ్ నోటీస్‌లు వచ్చిన వారికి రూ.1లక్ష నుండి రూ.3లక్షల వరకూ కట్టాలంటే ఏ విధంగా మేము కట్టగలమని కలెక్టర్ వీటిపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, ఈసర్ల దేవి, ఊరుకొండ సుబ్బలక్ష్మి తదితరులు ఉన్నారు.

## అగ్నిబాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



అశ్వారావుపేట రూరల్, మార్చి 10 ప్రభాతవార్త: స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సహకారంతో అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి శుక్రవారం చేయూత నందించడం జరిగింది. మండల పరిధిలోని నారాయణపురం మాజీ సర్పంచ్ తోడెం నాగేశ్వరరావు ఇల్లు అగ్రిప్రమాదానికి గురైన విషయాన్ని నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే మెచ్చా ఆయన హైద్రాబాద్‌లో ఉన్నప్పటికి వెంటనే స్పందించిన ఆయన ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యం, దుస్తులు, దుప్పట్లు, వంట సామగ్రి ఏర్పాటు చేయించారు. అదే విధంగా ప్రభుత్వం తరపున ఆదుకుంటామని భరోసా కల్పించేలా చేశారు. ఆ సరుకులను శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు బిర్రం వెంకటేశ్వరావు, నిర్మల పుల్లారావు, సాంబశివరావు, చందా లక్ష్మి నర్సయ్య, వేణు తదితరులు బాధిత కుటుంబానికి అందజేశారు.

# సామ్యాతండాలో డూండీ ఉత్సవం

**-భర్తలను బాదుడే డూండీ వేడుక-మగపిల్లవాడు పుడితే డూండీ ఆడాల్సిందే**
**-సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్న సామ్యా తండా గిరిజనులు**

*కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 10*

కుల ఆచారాలను సాంప్రదాయ బద్దంగా నేటి సమాజంలో తమ ప్రాధాన్యతను తెలియజేస్తూ సామ్యాతండా వాసులు వారి ఆచార వేడుకల్లో బాగంగా భర్తలను బరెసెలతో బాదుతూ ప్రత్యేకంగా నిర్వహించుకునే డూండ్ వేడుక సింగరేణి మండలం సామ్యాతండాలో నిర్వహించారు. బంజారా గిరిజనులలో భూక్యా, లాకావత్ ,తేజావత్, వడితా య వంశస్తుల కుటుంబాలలో మగ పిల్లవాడు పుడితే ఆ ఏడాది హోళీ పండుగ రెండోరోజు డూండీ ఉత్సవం ఆడాలి ్సందే. ఈ వేడుకకు అంకురార్పరణచేసి 9 రోజుల పాటు వేడుక నిర్వహిస్తామన్నారు 3 రోజులు గ్రామంలో వేడుక సందడి ఉంటుంది. డూండు వేడుకలో భాగంగా గిరిజనుల



కులపెద్దలను గేరియా, గేర్ని పిలుస్తారు హోళికి ముందు గేరియాలు అడవికి వెళ్లి 10 అడుగుల పొడవైన ధ్వజస్తంబాన్ని బుజాలపై మోసుకొస్తారు. మధ్యలో ఎక్కడా దించకుండా భుజంపై మోస్తూ నృత్యాలు చేస్తూ ఇంటికి తీసుకొస్తారు. ఆ ధ్వజస్థంబాన్ని నిలబెట్టి నవదాన్యాలతో సాంప్రదాయక పూజలు నిర్వహించి పాటలు పాడుతారు ధ్వజస్తంభం పక్కనే రెండు చిన్న కర్రలను పాతి పాయసం, పిండివంటలు, ఐదు రకాల వంటలు గంగాళం బిందెలను కర్రలకు కడతారు. అయితే ఆ గంగాళాన్ని ఎత్తుక వెళ్లటానికి భర్తలు వస్తున్న క్రమంలో మహిళలు దాని చుట్టూ కాపలాగా కర్రలు పట్టుకుని నిలబడతారు. ఆ సమయంలో బిందెలను ఎత్తుకెళ్లటానికి వచ్చే మగవారిని చేతిలో కర్రలతో బాదుతూ కొడుతూ ఉంటారు. ఇలా జరుగుతున్న క్రమంలో ఆ బిందెలను ఎత్తుకుని పోతారు. మండల పరిధిలోని బాగ్యనగర్ తండా పంచాయతీలో సామ్యాతండాకు చెందిన బూకా య నగేష్ సుజాత దంపతులకు భూక్యా దర్శక్ జన్మించటంతో సామ్యాతండాలో గిరిజన సాంప్రదాయ పద్దతిలో ఈ వేడుకలు నిర్వహించారు

## రైతులకు ఋణమాఫీ అమలు చేయాలి

*కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 10*

ఎన్నికల హామీల్లో బాగంగా బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రూపాయల లోపు రైతులకు ఋణాలు మాఫీ చేయాలని, ధరణి పోర్టర్ సమస్యలను పరిష్కరించాలని బిజెపి మండల అధ్యక్షులు దనసరి శ్రీను, నేతలు పి రామ్మూర్తి, గంగుల శ్రీకాంత్‌లు అన్నారు. మండల తాహశీల్దార్ కార్యాలయం ముందు బిజెపి, కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు దీక్షా కార్యక్రమం నిర్వహించారు. పలు సమస్యలు



పరిష్కరించాలని కోరుతూ మండల డిటి లక్ష్మీకి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు గిట్టుబాటు ధరలు లభించక ఆర్దికంగా ఇబ్బందులు పడుతున్న క్రమంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఋణమాఫీ వడ్డీతో సహా వెంటనే అమలు చేయాలన్నారు. రైతులు తమ భూములకు సంబందించి గత 8 సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ధరణి పోర్టల్ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండటంతో భూ సమస్యలు పరిష్కరించటం లేదన్నారు. రైతులకు సబ్సిడితో విత్తనాలు సరఫరా చేయడంతోపాటు కేంద్ర ప్రబుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులకు వర్తింపచేయాలన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన తెలంగాణ రాష్ట్రంలో అమలు పరచాలన్నారు. ఈ కార్య క్రమంలో రేఖల మల్లేష్, తురక అనిల్, జ్యోతి, తురక నారాయణ, జిట్టానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో జిల్లా కలెక్టర్ గౌతమ్ సుడిగాలి పర్యటన

**మన ఊరు మన బడి పనుల పరిశీలన**

**కంటివెలుగు కేంద్రం పరిశీలన**

*వైరా, మార్చి10,ప్రభాతవార్త:*

వైరాలో ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతమ్ నాలుగు గంటలపాటు సుడిగాలి పర్యటన చేశారు. వైరాలోని బాలికోన్నత పాఠశాల ప్రాధమిక పాఠశాలలో మన ఊరు మనబడి పధకంలో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. బాలికోన్నత పాఠశాలలో



అభివృద్ధి పనులను చూసి కాంటాక్ట్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికోన్నత పాఠశాలలోని 9వ తరగతి గదికి వెళ్లి విద్యార్థినిలతో ఆయన మాట్లాడారు. కలెక్టర్ పిల్లలతో కూర్చొని ఇంగ్లీస్ క్లాస్ విన్నారు. అనంతరం విద్యార్థినిల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మన ఊరు మనబడిలో భాగంగా సదుపాయాలు బాగున్నాయని విద్యార్థులు కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం ప్రాధమిక పాఠశాలలోని నాల్గో తరగతి విద్యార్థులతో ఆయన మాట్లాడారు.



అనంతరం టిఎస్ఆర్ఎస్ పాఠశాలలో ఆయన పర్యటించారు. ఈ పాఠశాలలో ఐదో తరగతి విద్యార్థులతో ఏకాంతంగా తరగతి గదిలో మాట్లాడారు. పాఠశాలలో విద్యాబోధన, వసతి గృహంలో సమస్యలు, అల్పాహారం భోజనం, నాణ్యత ఉంటుందా లేదా అనే విషయాలను విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పాఠ్యాశాన్ని బోధించి వారిలో ఉన్న నైపుణ్యాన్ని పరిశీలించారు. అనంతరం టిఎస్ఆర్ఎస్‌లోని డార్మెంటరీ నిర్మాణానికి కలెక్టర్ తన నిధుల నుంచి రూ.20లక్షలు మంజూరు చేశారు. ఈ పాఠశాల వసతి గృహం స్లాబ్ నుంచి నీరు లీకవుతుందని విషయాన్ని తెలుసుకున్న కలెక్టర్ భవనంపై మరో డార్మెంటరీ నియమించేందుకు నిధులను మంజూరు చేశారు. అనంతరం కలెక్టర్ గౌతమ్ డైనింగ్ హాల్ విద్యార్థినిలతో కలిసి నేలపై కూర్చొని భోజనం చేశారు. అనంతరం వైరా నిర్మాణంలో ఉన్న వెజ్ నాన్ వెజ్ మార్కెట్. పనుల్లోని ఇండోర్ స్టేడియంలో చేపడుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ పనులను మరింత వేగవంతంగా చేపట్టాలని అధికారులు కాంట్రాక్టర్‌ను ఆయన ఆదేశించారు. అనంతరం బ్రాహ్మణపల్లిలోని కంటి వెలుగు వైద్యశిబిరాన్ని ఆయన సందర్శించారు. శిబిరం నిర్వాహణ తీరు పరీక్షలు నిర్వహణ తదితర విషయాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కేంద్రంలో కలెక్టర్ కంటి



పరీక్షలు చేయించుకున్నారు. కంటి పరిస్థితి చేయించుకొని వచ్చిన స్థానికులతో ఆయన ముచ్చటించారు. ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని తగిన విధంగా కళ్ళజోళ్ళు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈవో సోమశేఖర్‌శర్మ, జిల్లా వైద్యాధికారి మాలతి, మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు సూతకాని జైపాల్, ముళ్ళపాటి సీతారాములు, వైరా తహశీల్దార్ అరుణ, మున్సిపాల్ కమీషనర్ అనిత, 5వ వారునడ కౌన్సిలర్ మాదినేని సునీత, కన్నెగంటి సునీత, ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, పాఠశాల ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

## గొల్లెనపాడులో కంటి వైద్యశిబిరం ప్రారంభం

*వైరా, మార్చి10,ప్రభాతవార్త:*

మండలం గొల్లెనపాడు గ్రామంలో కంటి వైద్యశిబిరాన్ని స్థానిక సర్పంచ్ కంచర్ల మరియమ్మ ప్రారంభించారు. శిబిరంలో 130 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని ఆప్తాలమిక్ కంటి వైద్యనిపుణులు డాక్టర్ వుంద్రు శ్యామ్‌బాబు తెలిపారు. శిబిరంలో ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నల్లమల బాంధవి, ఏఎన్ఏ ఉమా డేటా ఎంట్రీ డిఈవో కిరణ్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్‌లు, పాల్గొన్నారు.




## నెల మొదటి తేదీనే వేతనాలు చెల్లించాలి

*కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 10*



ఉద్యోగుల వేతనాలు మొదటి తేదీకే చెల్లించాల్సిన వాటిని ప్రబుత్వం 10వ తేదీ దాటుతున్నా చెల్లించటంలేదని టిఎస్‌యుటిఎఫ్ మండల కమిటి విమర్శించారు. ప్రతి నెలా మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని ప్రభుత్వ ఉత్తర్వులున్నప్పటికీ రోజుకు కొన్ని జిల్లాల చొప్పున వేతనాలు చెల్లించటం ఏంటని అన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లకు సకాలంలో అందకపోవడంతో ఆర్దికంగా ఇబ్బంది పడుతున్నట్లు మండల అద్యక్ష ప్రధానకార్యదర్శులు మద్దినేని నాగేశ్వరరావు, బానోతు మంగీలాల్‌లు డిమాండ్‌చేసారు.

## క్రీస్తు ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలి



*కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 10*

ఏసుక్రీస్తు బోధనలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని వాటిని మార్గదర్శకంగా తీసుకుని నడుచుకోవాలని పాస్టర్ ఎబి సింగ్ అన్నారు. సింగరేణి మండలం సీతారాంపురం పంచాయతీ కొత్తూరు తండా వద్ద త్రీయేక జయవర్చనాలయం ప్రార్దనా మందిరంలో పాస్టర్ ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు రెండవ రాకకు సమీపంగా ఉందని సేవకులందరూ ఏసుక్రీస్తు రాకడ గుర్తులు తెలుసుకోవాలని బోదించారు. సమాజంలో మార్పు కోసం ఏసుక్రీస్తు తన బోధనల ద్వారా ప్రభోదిస్తున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో సింగరేణి మండల పాస్టర్స్ ఫెలోషిప్ సేవకులు, వ్యవస్తాపకులు పాస్టర్ మదుసూదన్‌రావు, అధ్యక్షులు బట్టు సైమన్ పీటర్, సెక్రటరీ ఎనగంటి షాలేము రాజు, స్టీవెన్ పాల్, ప్రబు ప్రసాద్, జాన్ ప్రకాష్, ప్రేమ్‌సాగర్, జాషువా. మోషే , లాజర్, ఉదయ్‌కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు



*కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 10*

సింగరేణి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెదబోయన ఉమాశంకర్ సుజాత పెళ్లి రోజు వేడుకల్లో శుక్రవారం మండల పార్టీ నేతలు పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మండల ఎంపిటిసిల సంఘ అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, బత్తుల శ్రీనివాసరావు, పుట్టా నాగేశ్వరరావు గుట్టకింద గుంపు ఉపసర్పంచ్ పాషా, మర్సకట్ల రోశయ్య, భూక్యా కుమార్, మొగిలి ఆదినారాయణ, చందు, రాందాసు, ముత్యాల సత్యనారాయణ, దారావత్ మంగీలాల్, తదితరులు పాల్గొన్నారు

# నీళ్ళు లేక నోళ్ళు తెరుచుకున్న వరి పంట పొలాలు

## లబోదిబోమంటున్న రైతులు

తల్లాడ, మార్చి 10, ప్రభాతవార్త

దేశానికి పట్టెడన్నం పెట్టే రైతు పరిస్థితి దుర్భరంగా తయారవ్వగా పంట చేతికొచ్చే దశలో నీళ్ళు లేక పంట పొలాలు నోళ్ళు తెరుచుకో వడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారిం ది. సిరిపురం మేజర్ నుండి తెలగారం మైనర్ ద్వారా వచ్చే నీళ్ళు రాకపోవడంతో బిల్లుపాడులో వరి పంట సాగు చేస్తున్న రైతుల పరిస్థితి దయనీ యంగా మారింది. గత వారం రోజుల నుండి రైతులు నీళ్ళ కోసం కాల్వల చుట్టూ ప్రదక్షిణలు



చేస్తుండగా ఏన్కూరు మెయిన్ కెనాల్ నుండి నీళ్ళ సరఫరా కాకపోవడంతో ఈ సమస్య తలె త్తుతున్నట్లు రైతులు వాపోయారు. గురువారం పంటలకు నీరు అందక పోవడంతో వరి ఎండే పరిస్థితి ఏర్పడిందని బిజెపి అధ్యక్షుడు ఆవతి



వెంకట రామారావు ఎమ్మెల్యే వెం కట వీరయ్య కు, జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్‌కు ఫిర్యాదు చేశారు. శుక్రవారం రైతులు పొలాలకు నీరు వదిలి పంటలను కాపాడాలని రైతులు, కౌ లు రైతులు పంట పొలంలోనే నినాదాలు చేశారు.

# మహిళలకు విద్యనందించిన తొలి మహిళ సావిత్రిభాయి పూలే

సత్తుపల్లి, మార్చి 10, ప్రభాతవార్త:

అన్ని వర్గాల మహిళలకు విద్యనందించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలె అని మూఢ నమ్మకాలు రాజ్యమేలుతున్న కాలంలో వేగుచుక్కలా ఉదయించిన సావిత్రిభాయి పూలే నిరంతర సామాజిక చైతన్యంతో మహిళ హక్కుల, రక్షణ, సాధికారిక ఉద్యమంలో క్రియా శీలక పాత్ర పోషించారని, తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం 880 /2014 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లూరి అనీల్ కుమార్ అన్నారు. సావిత్రి భాయి పూలె 125వ వర్ధంతి సందర్భంగా బీసీ ఐక్యవేధిక కార్యన్ గుడి మల్కాపూర్‌లో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో పూలె చిత్ర పటానికి శుక్రవారం పూల మాలలు వేసి పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కుమ్మరి సంఘం రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి అనీల్ కుమార్ మాట్లాడుతూ బీసీ ఐక్యవేధిక ఆధ్వర్యంలో సావిత్రిభాయి పూలె వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. సావిత్రి భాయి పూలె ఆశయాలు, సాధన, మహిలా సాధికారిత, మహిళా సంఘాల పాత్ర అనే అంశంపై జరిగిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హా జరై మాట్లాడుతూ నిరంతరం సామాజిక చైతన్యంతో మహిళల హక్కుల రక్షణ, సాధికారిక ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారని, 1848 జనవరి 1న పూనెలో బుదవాల పేటలో బాలికల పాఠశాల స్థాపించి తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా విప్లవాత్మక మార్పులకు నాంది పలికారని అన్నారు. అదే విధంగా బాలికల కోసం గ్రామీణ ప్రాంతాలలో 52 పాఠశాలలు స్థాపించి మధ్యాహ్న భోజన వసతి కల్పించి మహిళా విద్యా సామాజిక సందపదగా సావిత్రి భాయి పూలె పేరుగాంచారని ఆమె ఆశయ సాధనకు మహిళా సంఘాలు బహుముఖ పాత్ర పోషించాలని అ నీల్ కుమార్ అన్నారు. బీసీ ఐక్యవేధిక అధ్యక్షులు కె. ప్రకాష్, ప్రొఫెసర్ ఎన్. నర్సింగ్ దాస్, సావిత్రి భాయి పూలె అంటరానితనం, అశ్పృశ్యత, ఆడశిశువుల హత్య, సతీ బాల్యవివాహాలు, వితంతవులు వివాహాలు, మూఢ నమ్మకాలను రూపుమాప డానికి ఉద్యమాలు చేసి కీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ. మల్లికార్జున్, అంబటి శ్రీనివాస్, ఆర్. నర్సింగరావు, కృష్ణ, అంబటి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# లారీ క్లీనర్ మృతి

సత్తుపల్లి, మార్చి 10, ప్రభాతవార్త:



చాతిలో నొప్పి మరియు వాంతులు వస్తున్నాయనే కారణంతో ఓ లారీ క్లీనరన శుక్రవారం ఉదయం 10 .గంటలకు ప్రభుత్వ హాస్పిటల్‌లో చేరి చికిత్స జరుగుతున్న క్రమంలోనే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.వివరాలు ఇలా ఉన్నాయి... మృతుడు రాజస్తాన్, గులపూర తాన బిల్వార జిల్లా, బరటియా గ్రామానికి చెందిన టిక్క మలి తండ్రి జీవన్ (24) , వృత్తి లారీ క్లీనర్. చికిత్స జరుగుతుండగానే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

## ఎస్‌విఆర్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారం

సత్తుపల్లి, మార్చి 10, ప్రభాతవార్త:




మండల పరిధిలోని బి. గంగారం ఎస్‌డివిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వాగ్దేవి పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారంటాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టెస్ట్‌లో ఇంగ్లీష్, తెలుగు మీడియంలలో ప్రథమ మరియు ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు రూ. 5 వేల నగదు మరియు మెమొంటోలను అందజేయడం జరిగింది. గత సంవత్సరం ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలలో తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రూ. 10 వేలు నగదును అందజేశారు. పాఠశాల ఇంచార్జి ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వాగ్దేవి పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఎం. రాంమ్మోహన్‌రెడ్డి, కోశాధికారి బాల నాగేశ్వరరావు, గౌరవ సలహాదారుడు డి. వెంకట్రామిరెడ్డి, కార్యదర్శి సత్యనారాయణ, మరియు పాఠశాల ఉపాధ్యాయులు వాగ్దేవి పూర్వ విద్యార్థి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కల్లూరు, మార్చి 10, ప్రభాతవార్త

కల్లూరు 33/11 కెవి ఉపకేంద్రంలో జరుగుతున్న మరమ్మత్తుల కారణంగా నేడు (శనివారం) ఉదయం గం. 8.30 నుండి మధ్యాహ్నం గం. 1.00 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# సీసీ రోడ్లకు భూమి పూజ చేసిన సర్పంచ్

కల్లూరు, మార్చి 10, ప్రభాతవార్త

మండల పరిధిలోని లింగాల గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ దేవరపల్లి అరుణ నాగ ప్రసాద్ సిసి రోడ్లకు భూమి పూజ చేశారు. గ్రామంలోని బిసి కాలనీలో చెరుకూరి మోహన్‌రావు ఇంటి వద్ద నుండి మునుగంటి కిరణ్ ఇంటి వరకు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చొరవతో, సింగరేణి నిధుల ద్వారా రూ. 15 లక్షలు సీసీ రోడ్లకు కేటాయించినట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు. అందులో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి రూ. 10 లక్షలు సీసీ రోడ్లకు కేటాయించడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, ఏఈ వెంకటేశ్వరరావు, గ్రామ ఉపాధ్యాయురాలు మట్టూరి రమాదేవి, లింగాల మాజీ ఎంపిటిసి సభ్యులు వేము కృష్ణ, దేవరపల్లి వెంకటేశ్వరరావు, మట్టూరి శ్రీనివాసరావు, పుసులూరి శ్రీనివాసరావు, సెక్రటరి శీలం రాంబాబు, గ్రామపంచాయితీ వార్డు సభ్యులు, పంచాయితీ సిబ్బంది, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్తి స్థాయిలో రైతుల పంటలకు నీరందించాలి

### - ఇరిగేషన్ ఈఈను కోరిన జట్పీటిసి అజయ్‌కుమార్

కల్లూరు, మార్చి 10, ప్రభాతవార్త

కల్లూరు మండలంలో రైతులందరు శుక్రవారం ఇరిగేషన్ ఈఈ కార్యాలయానికి పెద్ద ఎత్తున చేరుకున్నారు. అందులో భాగంగా మండలంలో వేసిన పంట ఎండిపోతుందని, అందుకు భిన్నంగా రైతులందరూ నీరులేక గగ్గోలు పెడుతున్నారని ఇరిగేషన్ ఈఈని కల్లూరు జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, కల్లూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు వీరితో పాటు మండలంలోని రైతులందరు ఇరిగేషన్ కార్యాలయానికి పెద్ద ఎత్తున చేరుకున్నారు. అనంతరం ఇరిగేషన్ కార్యాలయం నుండి అధికారులను తీసుకుని కప్పలబంధం రెగ్యులేటర్ వద్దకు వెళ్ళి పెనుబల్లి, వేంసూరు కెనాల్‌కు వెళ్ళే నీటిని మధిర కెనాల్‌కు తరలించినట్లుగా కట్టా అజయ్‌కుమార్ తెలిపారు. ఈ విషయంపై ఇరిగేషన్ ఈఈ స్పందిస్తూ పై నుండి వస్తున్న నీటిని పూర్తిగా మధిర బ్రాంచికి పంపిస్తానని హామీ ఇచ్చారు. ఎందుకంటే రైతులు ఇబ్బంది పడకుండా రైతులు వేసిన పంటకు నష్టం వాటిల్లకుండా మా వంతు మేము కృషిచేస్తామని అజయ్‌కుమార్‌కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, జట్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి, మత్తి గోపాల్, ప్రజాప్రతినిధులతో పాటు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



తల్లాడ, మార్చి 10, ప్రభాతవార్త

తల్లాడకు చెందిన మందపాటి శ్రీనివాసరాజు, నాగలక్ష్మి కుమార్తె రూపాదేవి వివాహ వేడుకలో స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జట్పీటీసీ దిరిశాల ప్రమీల, దూపాటి భద్రరాజు, దిరిశాల దాసూరావు, నరేష్ రాజు, డి. రామకోటం రాజు తదితరులు పాల్గొన్నారు.

## కుర్నవల్లిలో చర్చి నిర్మాణానికి వితరణ



తల్లాడ, మార్చి 10, ప్రభాతవార్త

మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న చర్చి నిర్మాణానికి కుర్నవల్లి సొసైటి చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి శుక్రవారం రూ. 10 వేలను వితరణగా చర్చి ఫాదర్ కిరణ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తుందన్నారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సూచన మేరకు అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుంటామన్నారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ కిరణ్ అయిలూరి ప్రదీప్‌రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో చర్చి పెద్దలు ఆదూరి బుచ్చాలు, ఎక్కిరాల రవి, కొత్తపల్లి శ్రీనివాసరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## షాదీఖానా నిర్మాణానికి రూ. 2 కోట్లు మంజూరు



సత్తుపల్లి, మార్చి 10, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదేశానుసారం మున్సిపాలిటి పరిధిలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కృషితో ముస్లీం సోదరులకు షాధీఖానా నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఈ నిర్మాణ పనుల కార్య నిర్వణకు శుక్రవారం సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోగల ముస్లీం పెద్దలతో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సమావేశమయ్యారు. ఈ సందర్భంగా షాదీఖానా విధి విధానాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మున్సిపల్ కమిషనర్ కోడూరి సుజాత, ఏఇ సురేష్,, కౌన్సిలర్లు ఎస్‌కె. చాంద్‌పాషా, గ్రాండ్ మౌలాలీ, అబ్దుల్లా, నాగుల్ మీరా, గఫార్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మదీనా పాషా, మీర్జా సర్దార్ బేగ్, లాయర్ బాషా, మొకరం హుస్సేన్, అమీర్ జాని, సలీం బాషా, ఓమరలి తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కేసిఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి



**నేలకొండపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:** రైతాంగ వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ వెల్లడించారు. బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయకుమార్ ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు శుక్రవారం నేలకొండపల్లి లోని మండల తహసీల్దార్ కార్యాలయం ముందు మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో రైతులు, బిజేపి శ్రేణులు రైతు దీక్ష నిర్వహించారు. రాష్ట్ర బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వారు నినాదాలు చేసారు. ఈ సందర్భంగా నున్నా రవికుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనారని ఆయన ఆరోపించారు. రైతులకు రూ.లక్ష రుణమాఫీని ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. వాటికి నాలుగు ఏళ్ళుగా వడ్డీ ఎవ్వరు కట్టాలని, కొత్తగా బ్యాంక్ రుణాలు ఎవ్వరు ఇస్తారని ఆయన నిలదీసారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చి రైతులను మోసం చేసారని ఆయన విమర్శించారు. ధరణీ పోర్టల్ వలన రైతులు భూముల సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. వ్యవసాయానికి ఇరవై నాలుగు గంటల పాటు నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేసారు. సాగునీరు ప్రాజెక్టుల పేరుతో కేసిఆర్ కుటుంబం కోట్లాది రూపాయలు దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, బిజేపి కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్, బిజేపి జిల్లా, మండల నాయకులు భవనాసి దుర్గారావు, కోటి హనుమంతరావు, మన్నె రాధాకృష్ణ, కాళింగ వెంకటేశ్వర్లు, గోవింద్, రామకృష్ణ, రమణ, మెహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.




## మసీదు ప్రాంగణంలో బోరు ప్రారంభం

**ఖమ్మం రూరల్, మార్చి 10, ప్రభాతవార్త :**



. స్థానిక వరంగల్ క్రాస్ రోడ్డులో గల మసీద్ ఉమర్ ఇబ్బద్దుల్ ఖత్తాబ్ ప్రాంగణంలో శుక్రవారం పీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వేసవికాలంను ఆ ప్రాంతంలో నీటి కటకటను దృష్టిలో పెట్టుకొని ప్రజల విజ్ఞప్తి మేరకు అవామి హింద్ వెల్ఫేర్ ఛారిట్రబుల్ ఫౌండేషన్ చైర్మన్ హాఫిజ్ జవ్వాద్ అహ్మద్ బోరు ఏర్పాటు చేశారు. అలాగే ప్రజల సౌకర్యార్ధం బయట కూడా బ్యాంకును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇదే విధంగా మరీన్ని ప్రజాసేవ కార్యక్రమాలను చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు పువ్వాల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షుడు మహమ్మద్ జావిద్, ముస్లీం మత పెద్దలు, స్దానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా చైతన్య యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయండి



**తిరుమలాయపాలెం, మార్చి 10 ప్రభాతవార్త:** ఈనెల 14న మండల కేంద్రంలో జరిగే ప్రజా చైతన్య యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కొమ్ము శ్రీను అధ్యక్షలన సీపీఎం పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ..కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ పేద ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఈనెల 17న హన్మకొండలో ప్రజా చైతన్య బస్సు యాత్ర ప్రారంభమవుతోందని, ఈ యాత్ర రాష్ట్రంలో 14 రోజుల పాటు జరిగిన తరువాత 24వ తేది ఉదయం 9 గంటలకు తిరుమలాయపాలెం మండలం కేంద్రం చేరుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నందున ప్రజలు, కార్యకర్తలు, మేధావులు, సానుభూతి పరులు పెద్దసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, బషీరుద్దీన్, నర్స య్య, రమేష్, వెంకట్రావు, నాగేశ్వరరావు, పుష్పావతి, వెంకన్న, ఉపేందర్‌రెడ్డి, ఉపేందర్, సైదులు, సురేష్, స్వామి, వెంకటేష్, దామోదర్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, ముత్తయ్య, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా




**తిరుమలాయపాలెం, మార్చి 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముజాహిద్ గ్రామంలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా చేస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారని స్థానిక ప్రజలు తెలిపారు. అడ్డుకుంటున్న రైతులపై ఇసుక మాఫియా దాడులు చేసే ప్రయత్నం చేస్తుందని,ఈ విషయం తెలిసినా సంబంధిత అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తూ వారికే అనుకూలంగా మాట్లాడుతూ సహకరిస్తున్నారని అన్నారు. ఇటీవల ముజాహిద్ పురం గ్రామంలో ఇసుక డంపింగ్ చేసే విషయంలో ఇరు వర్గాలు ఘర్షణపడి దాడులు చేసుకోవడంతో తీవ్రగాయాలపాలై పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా అధికారులు ఎంతమాత్రం స్పందించడం లేదన్నారు. కొందరు అధికార పార్టీ నాయకులు అండదండలతో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని, ఒక్కో ట్రక్కు 9 నుండి 10 వేల రూపాయలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని, వ్యవసాయ భూముల నుండి ట్రాక్టర్లు తిరుగుతుండడంతో భూములు డొంక దారులుగా మారుతున్నాయని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, రైతులు కోరుతున్నారు.

## ప్రతి నెల ఒకటవ తేదీన వేతనాలు చెల్లించాలి

**నేలకొండపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటవ తేదీన వేతనాలు చెల్లించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకుడు ఆర్.అరవిందకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శుక్రవారం నేలకొండపల్లి లోని సంఘం కార్యాలయం నందు టిఎస్ యుటిఎఫ్ మండల కమిటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అరవిందకుమార్ మాట్లాడుతూ నెలలో పదవ తారీఖు గడుస్తున్నా వేతనాలు జమ కాకపోవడం ప్రభుత్వ అసమర్ధ విధానాలకు నిదర్శనమని ఆయన విమర్శించారు. వేతనాలు సకాలంలో అందకపోవడం వలన ఉద్యోగులు, ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం సకాలంలో వేతనాలు చెల్లించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల నాయకులు గురవయ్య, విజయకుమార్, నాగార్జున, నవాబ్‌సాహెబ్, కవిత, నాగమణి, కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**ముదిగొండ,మార్చి 10, ప్రభాతవార్త :** నేడు 2వ శనివారం కావున ముదిగొండ విద్యుత్ ఉప కేంద్ర పరిధిలోని లైన్స్ మరమ్మత్తులు, విద్యుత్ లైనన్సకు అడ్డు వచ్చినటువంటి చెట్లను తొలగించడం జరుగుతుంది. కావున నేడు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కావున వినియోగదురులు, పారిశ్రామిక వినియోగదారులు సహకరించాలని ముదిగొండ ఎలక్ట్రిసిటీ ఏఈ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**నేలకొండపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:** ఎండాకాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని నేలకొండపల్లి ఎస్సై జి.స్రవంతి వెల్లడించారు. చలివేంద్రంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె చెప్పారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్‌కు సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆమె ప్రారంభించారు. స్దానిక మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, సత్యసాయి ట్రస్టు సభ్యులు కొత్త రమేష్ సతీమణి కొత్త శారద పుట్టినరోజును పురస్కరించుకుని ఏర్పాటు చేసిన మజ్జిగను ఆమె అందరికి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎస్సై జి.స్రవంతి మాట్లాడుతూ సత్యసాయి సేవా సమితి వారు ప్రతి ఏడాది చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆమె అన్నారు. మానవ సేవే మాధవసేవగా భావించి ప్రతి ఒక్కరు తాము సంపాదించిన సొమ్ములో ఎంతో కొంత సామాజిక సేవా కార్యక్రమాలలో వినియోగించాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా కమిటి జిల్లా అధ్యక్షుడు దమ్మాలపాటి సుధాకరరావు, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, సత్యసాయి ట్రస్టు కమిటి సభ్యులు గెల్లా జగన్‌మోహన్‌రావు, కొత్త రమేష్, దోసపాటి చంద్రశేఖర్, జివిరమణగుప్తా, కూచిపూడి శ్రీనివాసరావు, గెల్లా కృష్ణారావు, ఏటుకూరి రామారావు, కడియాల నరేష్, అనుమాల సత్యవతి, భాగ్యమ్మ, మల్లారపు మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయిపూలే వర్ధంతి వేడుకలు

**నేలకొండపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:**



సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిసి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. శుక్రవారం కొత్తకొత్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు బిసి సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే 126వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత సావిత్రిబాయిపూలే చిత్రపటంకు బిసి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు వెన్నపూసల సీతారాములు, బిసి సంఘం నాయకులు తోగాటి నాగాచారీ, రాయవరపు నాగరాజు, వల్లాల కృష్ణ, దేవరశెట్టి సత్యం, గ్రామ పంచాయతీ కార్యదర్శి బండి నాగేంద్రబాబు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల ధర్నాను విజయవంతం చేయండి

**నేలకొండపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:** ఆర్యవైశ్య రాష్ట్ర స్దాయి కార్పోరేషన్‌ను ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 14వ తేదీన ఖమ్మం నగరంలోని జిల్లా కలక్టరేట్ ముందు చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రసిడెంట్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నేలకొండపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త రమేష్, మండల కార్యదర్శి అప్పన ధనుంజయరావు, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకుడు గెల్లా జగన్‌మోహన్‌రావు, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్ పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి నందు వారు స్దానిక విలేకరులతో మాట్లాడారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలతో కల్సి అనేక ప్రజా సేవా కార్యమ్రాలను నిర్వహిస్తున్న ఆర్యవైశ్యులకు ప్రభుత్వం కార్పోరేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతో ఉందని వారు చెప్పారు. జిల్లా కలక్టరేట్ ముందు జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు తరలి రావాలని వారు కోరారు.

# 'వార్త' క్రికెట్ పోటీలను ప్రారంభించిన డైరెక్టర్ (పా) బలరాం, జిల్లా జడ్జి చంద్రశేఖరప్రసాద్

**- బ్యాటింగ్, బౌలింగ్ చేసిన డైరెక్టర్ బలరాం**




**కొత్తగూడెం, మార్చి 10 – ప్రభాతవార్త:** వార్తా దినపత్రిక 27వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో క్రికెట్ పోటీలను ముఖ్య అతిథిగా విచ్చేసిన సింగరేణి డైరెక్టర్ (పా, ఫైనాన్స్) ఎన్. బలరాం బ్యాటింగ్ చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. ఆటలు, క్రీడల వల్ల మానసిక ఒత్తిడి తగ్గి, వినోదం, ఆనందం పెంపొందుతాయని అన్నారు. ఆటలు అనేవి దేశాన్ని ఒకటిగా చేసి, అలాగే ప్రజల్లో సోదరభావం పెంపొందిస్తుందని, క్రీడలు అందరినీ ఒకటిగా కలిపి ఉంచడంలో సహాయ పడతాయని అన్నారు. వార్తా పత్రికల నిజాలను నిర్భయంగా బయట పెట్టడంలో తన పాత్ర ఎంతో పోషిస్తోందని, ఎక్కడ అన్యాయం జరిగినా ప్రజల పక్షాన ఉండి పోరాడుతోందని, తన వార్తల ద్వారా అధికారులకు కానరాని సమస్యలను సైతం వెలుగులోకి తీసుకొస్తుందని అన్నారు. కేవలం వార్తలకే పరిమితం కాకుండా అప్పుడప్పుడు ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పత్రికా రంగంలో పనిచేస్తున్న వారితో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అందరూ ఒకే వేదికపై కలుసుకొని క్రికెట్ పోటీలో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. సింగరేణి సంస్థ తరపున ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌ను మరింత అభివృద్ధి చేస్తున్నామని, సంస్థ క్రీడలకు పెద్దపీట వేసిందని అన్నారు. అందులో భాగంగానే ప్రకాశం స్టేడియం రూపురేఖలను మారుస్తున్నామని అన్నారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు మౌలిక వసతులను కల్పిస్తున్నామని అన్నారు. తొలుత డైరెక్టర్ (పా) బానయటింగ్ చేశారు. అనంతరం బౌలింగ్ వేశారు. తొలిరోజు కలెక్టరేట్, జ్యుడీషియల్ టీమ్‌ల మధ్య జరిగిన తొలి మ్యాచ్‌లోని క్రీడా కారులను కరచాలనంతో పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. మొత్తం 8 శాఖల నుం చి 8 టీములు మూడు రోజులు తలప డనున్నాయని, కలెక్టరేట్, జ్యుడిషియల్, పోలీస్, డాక్టర్, డీఎఫ్‌వో, డీఈవో, సింగరేణి, ప్రెస్ టీమ్‌లు పాల్గొంటున్నాయనాన్నరు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి పసుపులేటి చంద్రశేఖర ప్రసా ద్, అదనపు జడ్జి రామారావు, జీఎం పర్సనల్ బసవయ్య, వార్తా ఆర్ఎం జోగు వెంకటరత్నం, చీఫ్ బ్యూరో వెంకట నర్సయ్య, ప్రెస్‌క్లబ్ యూనియన్ నాయకులు కల్లోజి శ్రీనివాస్, ఇమ్మంది ఉదయ్‌కుమార్, బి. శంకర్, పాత్రికేయులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.



## సమీకృత భవన సముదాయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**ఖమ్మం, మార్చి 10 ప్రభాతవార్త:**



సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలో గల వివిధ శాఖల కార్యాలయాలను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం వైద్య, ఆరోగ్య, విద్య, మైన్స్, మైనార్టీ సంక్షేమ, జిల్లా సంక్షేమ, పంచాయతి అధికారి, పౌర సరఫరా కార్యాలయాల్లో ఉద్యోగుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉద్యోగులు సమయపాలన పాటించే విధంగా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రతి కార్యాలయంలో ఈ–ఆఫీస్ విధానంలో ఫైల్స్ నిర్వహణ ఉండాలని, భవన సముదాయంలో అన్ని శాఖల ఉద్యోగులు ఐడీఓసీలో ఏర్పాటు చేసిన డైనింగ్ హాల్లో భోజనం చేయాలని సూచించారు. అనంతరం ఐడీఓసీలో ఏర్పాటు చేసిన పిల్లల సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. మహిళా ఉద్యోగుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రచ్చే కేంద్రాన్ని సద్వినియోగ పర్చుకోవాలని తెలిపారు. మహిళా ఉద్యోగులు విధుల నిర్వహణకు ఇబ్బంది కలుగకుండా పిల్లలను సంరక్షణ కేంద్రం క్రచ్చేలో సంరక్షులక అప్పగించి నిశ్చింతంగా తమ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలన్నారు. కలెక్టర్ వెంట కె. శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



## కన్నులపండువగా రామయ్య కల్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## సీఓఈ సెట్ ఎంట్రన్స్ పరీక్షల ఏర్పాట్లు పూర్తి



**-ఏపీవో డేవిడ్‌రాజ్**

**భద్రాచలం, ప్రభాతవార్త :** కాలేజీ ఆఫ్ ఎక్సెన్స్ కళాశాలలో ప్రవేశానికి నిర్వహిస్తున్న ఎంట్రన్స్ పరీక్షలు జరుగు కళాశాలలో విద్యార్థులకు సులభంగా ఎంట్రన్స్ రాయడానికి అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించాలని, ఇన్చార్జి ఆర్సిఓ గురుకులం డేవిడ్‌రాజ్ సంబంధిత ప్రిన్సిపాల్‌లకు ఆదేశించారు. శుక్రవారం తన చాంబర్ నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 11 గురుకుల కళాశాలల ప్రిన్సిపాల్‌లతో జూమ్ మీటింగ్ ద్వారా ఈనెల 12వ తారీకు జరిగే సిఓ ఈసెట్ ఎంట్రెన్స్ టెస్టులు జరిగే గరుకుల కళాశాలలో ముందస్తు ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. ఎంట్రన్స్ టెస్ట్ పరీక్షలు రాయడానికి వచ్చే విద్యార్థులు ఎవరు కింద కూర్చోవద్దని, ప్రతి పరీక్ష కేంద్రంలో కుర్చీలు, డ్యూయల్ డెస్క్ బల్లలు ఏర్పాటు చేయాలని, కరెంటు సౌకర్యం, మంచినీరు, మెడికల్ క్యాంపు, విద్యార్థులు ఎవరు ఎండలో కూర్చోకుండా కళాశాల ముందు టెంట్లు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఎంట్రెన్స్ జరిగే పరీక్ష కేంద్రాలలో సంబంధిత ప్రిన్సిపాల్‌లు పూర్తిస్థాయిలో భద్రత కట్టుదిట్టంగా ఉండాలని, బయటివారు ఎవరిని పరీక్ష హాల్లోకి అనుమతించకూడదని, ఇంజులేటర్స్ అందర్నీ అలర్ట్‌గా ఉండేటట్టు చూడాలని, సిబ్బంది అందరూ కూడా పరీక్షలు జరిగే కేంద్రాల వద్ద అలర్ట్‌గా ఉండి విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని అన్నారు. సీఓఈ సెట్ ఎంట్రన్స్ సంబంధించిన ప్రశ్నాపత్రాలు, ఓఎంఆర్ షీట్స్ పరీక్షలు జరిగే కేంద్రాల దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లలో భద్రపరచడం జరిగిందని, 12వ తారీకు ఉదయం సంబంధిత ప్రిన్సిపాల్‌లు పోలీసుల రక్షణతో తీసుకొని వచ్చి పరీక్షా సమయం ఉదయం 10 గంటల నుండి ఒంటి గంట వరకు జరుగుతున్నందున పరీక్షలు ప్రారం భమయ్యే అరగం ముందుగా ప్రశ్నా పత్రాలు ఓఎంఆర్ షీట్స్ సంబంధించిన సిలు విప్పి సంబంధిత బాధ్యతగల అధికారికి అప్పగించాలని అన్నారు. సీఓఈ సెట్ ఎంట్రన్స్ రాసే విద్యార్థులు తమకు కేటాయించిన సెంటర్లలో గంట ముందుగానే చేరుకోవాలని ఆయన అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొత్తం 11 సెంటర్లలో ఎంట్రన్స్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందని, భద్రా చలం గురుకులం కళాశాలలో –2, ఈఎం ఆర్ఎస్ చర్ల/భద్రాచలం, అంకంపాలెం, సుది మల్ల, మణుగూరు, దమ్మపేట, యుఆర్‌జెసి కాలే జీలలో, అలాగే ఎస్ఓఈ ఖమ్మం–2, ఖమ్మం డిగ్రీ కాలేజ్ –1, ఈఎం ఆర్ ఎస్ సింగరేణి–1, ఈ పరీక్షలు జరుగు తాయని, 3560 మంది విద్యా ర్థులు ఈ ఎంట్ర న్స్ పరీక్షలు రాస్తున్నారని ఆయన అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాలేజ్ ఆఫ్ ఎక్సెన్స్ కళాశాలలు భద్రాచలం బాలికలు, కిన్నెరసాని, దమ్మపేట బాలురు, ఎస్ఓఈ ఖమ్మం బాలురు, ఈ నాలుగు కళాశాలలో ప్రవేశం కొరకు ఎంట్రన్స్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు.

## ఎక్సలెంట్ బాషా హైస్కూల్‌లో ఘనంగా ఫేరెవెల్ వేడుకలు

**-ముఖ్యఅతిధిగా హాజరైన ప్రభుత్వ విఫ్ రేగా**

**పినపాక ప్రభాతవార్త:**




మండల పరిధిలోని బయ్యారం క్రాస్ రోడ్ గల ఎక్సలెంట్ బాషా హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులకు ఫేర్వాల్ డే కార్యక్రమాన్ని ఎక్సలెంట్ విద్యాసంస్థల నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. వార్షిక పరీక్షల సమయం తక్కువగా ఉన్న నేపథ్యంలో విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా ఒక ప్రణాళికను ఎంచుకుని ఉపాధ్యాయులు సూచించిన సలహాలు సూచనలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు మంచి వాతావరణంలో చదువుకోవడానికి సహకరించాలని సూచించారు. ప్రతి విద్యార్థికి పదవ తరగతి ఉత్తీర్ణత శాతం భవిష్యత్తులో ఉన్నత చదువులకు ఎంతో అవసరం కాబట్టి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలని, తద్వారా పాఠశాలకు, తల్లిదండ్రులకు గౌరవ ప్రతిష్టలు వచ్చేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ రాజగోపాల్, ఎస్ఐ నాగుల్‌మీరా, ఎక్సెలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ ఎండి.యూసఫ్ షరీఫ్, ఎక్సెలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ ఎండీ ఖాదర్, డైరెక్టర్స్ యాకుబ్ షరీఫ్, ఎండి. ఖాన్, ముక్కు నర్సా రెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ అంకం సురేష్, సీనియర్ ఉపాధ్యాయురాలు వాల్సలా మోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.